

16వ పేజీలో...

# అత్యంత భద్రత మధ్య ఈవీఎంలు

- ఆదివారం ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం
- ప్రతీ నియోజకవర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు
- పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 02, డిసెంబర్ 2023 16 పేజీలు




# రేపే.. కౌంటింగ్

ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం

జిల్లాలో 83.83 శాతం పోలింగ్ నమోదు

జిల్లాలో మొత్తం ఓటర్లు 12,16,796 మంది

ఓటు హక్కు వినియోగించుకున్న వారు 10,200,87

ఓటింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత

జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమీషనర్ పర్యవేక్షణ

9 లో..

ఖమ్మం,డిసెంబర్ 1, ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రేపు వెల్లడి కానున్నాయి. ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తు నడుమ ఓటింగ్ యంత్రాలను కౌంటింగ్ కేంద్రంలో భద్రపరిచారు. గురువారం ఎన్నికలు జరగగా వీటికి సంబంధించిన పోలింగ్ రాత్రి పొద్దు పోయే వరకు కొన్ని సెంటర్లలో కొనసాగింది. ఖచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడంలో తీవ్ర జాప్యం కావడం, అర్థరాత్రి వరకు కచ్చితంగా సమాచారం లేకపోవడం వల్ల శుక్రవారం పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించగా, జిల్లాలోని ఐదు నియోజకవర్గాల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 12,16,796 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంది. కాగా వీరిలో మొత్తం ఓటు హక్కు వినియోగించుకున్న వారు 10,200,87 ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 83.83 శాతంగా ఓటింగ్ నమోదయింది.



2 లో..

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచల భద్రత

- కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్
- సాయుధ బలగాలతో పహారా

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

స్ట్రాంగ్ రూమ్స్ వద్ద భారీ కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ తెలిపారు. ఓటింగ్ అనంతరం శ్రీ చైతన్య ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కాలేజ్‌లో ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో ఉంచారు. డిసెంబర్ 3వ తారీఖున ఓట్ల లెక్కింపు జరగనుండగా పోలీస్ అధికారులతో సమావేశమైన పోలీస్ కమిషనర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి అంచెలో కేంద్ర బలటగాలు, రెండోస్థాయిలో సాయుధ సిబ్బంది, మూడో స్థాయిలో సివిల్ పోలీసు భద్రతా విధులు నిర్వహిస్తున్నారు. అగ్ని ప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇక నుండి అడిషనల్ డీసీపీ, ఏసీపీల

# అడవిలో.. అటెన్షన్

- తస్మాత్ జాగ్రత్త..
- వారోత్సవాల విజయవంతానికి మావోయిస్టుల పిలుపు
- నేటి నుండి 8 వరకు
- భద్రత మరింత కట్టుదిట్టం
- హిట్ లిస్ట్‌లో ఉన్నవారికి హెచ్చరికలు

చర్ల ప్రభాతవార్త:

పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ(పిఎల్ జిఏ) 23వ వారోత్సవాల నేపథ్యంలో అడవిలో అటెంక్షన్ వాతావరణం నెలకొంది. పిఎల్ జిఏ వారోత్సవాలను విజయవంతం చెయ్యాలని మావోయిస్టు రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ పేరిట ఇప్పటికే విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆదివాసీ గూడేల్లో గ్రామ గ్రామాన వారోత్సవాలను

## మావోయిస్టుల కుట్రలను భగ్నం చేసిన పోలీసులు





2 లో..



# సింగరేణిలో మొదలు కానున్న ఎన్నికలు

- 27వ తేదీన ఎన్నికలకు సిద్ధమవుతున్న కార్మిక సంఘాలు
- 4వ తేదీన ఆర్ఎల్‌సి కార్యాలయంలో సమావేశం
- కార్మిక సంఘాల నాయకులతో సమావేశం కానున్న రిటర్నింగ్ అధికారి
- కార్మికుల ఓటర్ల జాబితా ఇచ్చే అవకాశం

16 లో..

# అడవిలో.. అటెంక్షన్

**(మొదటి పేజీ తరువాయి..)**

**-తస్మాత్ జాగ్రత్త**

వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టు హిట్ లీస్టులో ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేసారు. ఇటీవల పూసుగుప్పలో లారీ దగ్ధం చేసిన ఘటన, ఎన్నికల వేళ మందుపాతర అమర్చ ఘటనతో పోలీసులు మరింత అప్రమత్తం అయ్యారు. ఎన్నికలు ఎటువంటి అలజడులకు తావులేకుండా కట్టుదిట్టం భద్రత నడుమ ప్రశాంతంగా పోలింగ్‌ను నిర్వహించిన పోలీసులు వారోత్సవాలను సమర్ధవంతంగా ఎదుర్కనేందుకు పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టుల హిట్ లీస్ట్‌లో ఉన్న నేతలను అప్రమత్తం చేసిన పోలీసులు వారం రోజుల పాటు ఏజన్సీ ప్రాంతాన్ని వీడి మైదాన ప్రాంతాలలో తలదాచుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆ మేరకు వారికి తాఖీదు ఇచ్చారు.

**-పల్లెల్లో నిశ్శబ్ధ వాతావరణం**

మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పల్లెల్లో నిశ్శబ్ధ వాతావరణం అలుముకుంది. నిన్నటి వరకు ఎన్నికలు, నేడు వారోత్సవాలు ఎటునుండి ఏ వార్త విన్నాల్సి వస్తుందో అన్న ఆందోళన ఏజెన్సీ ప్రజానీకంలో చెలరేగుతుంది.

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచల భద్రత

**(మొదటి పేజీ తరువాయి..)**

పర్యవేక్షణలో పోలీస్, ఆర్మ్‌డ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద పహారా కాస్తున్నారని తెలిపారు. అదే విధంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఖచ్చితమైన ప్రణాళిక ముందుకు వెళ్లాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, ఏసీపీలు హరికృష్ణ, భస్వారెడ్డి, ప్రసన్నకుమార్, రహెమాన్, రామానుజం, రవికుమార్, సాంబరాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎయిడ్స్ దినోత్సవం

*మహబూబాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త*



జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటి పరిధిలోని ఐఎంఏ హాల్ పత్తిపాక రోడ్డులో జిల్లా పొగ్రామ్ ఆఫిసర్ డాక్టర్ బిందుశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అంబరీష పాల్గొని మాట్లాడుతూ లెట్ కమ్యూనిటీస్ లెడ్ అనే నినాదంతో ఎయిడ్స్ దినోత్స వాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ ఆర్థికసంవత్సరంలో హెచ్ఐవి ఉన్న గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవం జరుగగా తల్లికి, బిడ్డకు మందులు అందించడం జరిగింద న్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 3770మంది సుఖ వ్యాదులు సోకిన వారిని గుర్తించి చికిత్స అందించడం జరిగిందని అదేవిధంగా జిల్లాలో ఆర్థికసంవత్సరంలో 1415యూనిట్ల రక్తం సేకరించి వినియోగించినట్లు తెలిపారు. జిల్లాలో 17రక్తదాన శిభిరాలు నిర్వహించి 670యూనిట్ల రక్తం కూడా సేకరించడం జరిగింద న్నారు. జిల్లాలో అన్ని డిగ్రీ, జూనియర్ కళాశా లలో రెడ్ రిబ్బన్ క్లబ్‌లను స్థాపించి హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించామన్నారు. ప్రమాధకర గ్రూపులైన స్వలింగ సంపర్కులు, ఫిమేల్ సెక్స్‌వర్కర్స్, వలస కార్మికులు, ఆటోడ్రైవర్లు హెచ్ఐవికి గురికాకుండా వారి ద్వారా ఇతరులకు వ్యాపించకుండా మూడు స్వచ్ఛంద సేవా సంస్థలు జిల్లాలో పనిచేస్తున్నాయని హెచ్ఐవి ఉన్న వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగు తుందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయసేవా సంస్థ సహాయంతో హెచ్ఆర్‌జిఎస్‌కు 10కేజిల బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి ఉత్తమ సేవలు అందించిన వైద్యాధి కారులకు, ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థలకు ప్రశాంసా పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకట్రాములు, ఆర్ఎంఓ వైదేహి, డిప్యూటి డియంహెచ్‌వో మురళిధర్, పొగ్రాం ఆఫిసర్‌లు సుధీర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, రెడ్‌క్రాస్ చైర్మన్ వరప్రసాద్, ఐఎంఏ ప్రసిడెంట్ డాక్టర్ నెహ్రూ నాయక్, విజయ్‌కుమార్, శ్రావణ్, రవీందర్‌రావు, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, కెవి రాజు, మంగమ్మ, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో గోల్‌మాల్..!



**-బస్తాకు రెండుకేజీల చొప్పున తూకంలో తేడా**

**-సెంటర్ నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల ఆందోళన**

*రఘునాథపల్లి, డిసెంబరు1 ప్రభాతవార్త :*

మండలంలోని కుసుంబాయి తండాలో కంచనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తూకంలో బస్తాకు రెండుకిలోల చొప్పున గోల్‌మాల్ చేస్తున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రైతులు విలేకరులతో మాట్లాడుతూ కంచనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కుసుంబాయి తండాలో దసరా పండుగ సమయంలో వరిధన్యాం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని తెలిపారు. అప్పటి నుంచి రైతుల వద్ద నిర్వాహకులు వరిధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఐతే గత రెండురోజుల క్రితం కొంతమంది రైతులకు చెందిన వరిధాన్యాన్ని బస్తాలలో నింపి నిర్వాహకులు బస్తాకు 41కేజీల చొప్పున తూకం వేయడం జరిగిందన్నారు. నిర్వాహకులు వేసిన తూకం బస్తాలపై అను మానం వచ్చిన రైతులు శుక్రవారం అందులో ఒకరైతు కు చెందిన ధాన్యం బస్తాలను కొన్నింటిని తీసుకొని వేరొక చోట తూకం వేయగా 42కేజీల 950 గ్రాములుగా చూపిస్తుండడంతో వారు మోస పోతున్నట్లు గుర్తించారు. వరిధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు బస్తాకు రెండుకిలోల చొప్పున తూకంలో మోసం చేస్తుండడంతో రైతులంతా కలిసి శుక్రవారం ఆందోళనకు దిగారు. ఒకబస్తాకు 2కేజీలు అంటే ఒక లారీలోడ్ ఐతే సుమారు 600బస్తాల వరకు ఉంటుందని, రైతులనుంచి కొనుగోలు చేసిన ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని నిర్వాహకులు వేరొక సంబ ంధిత వ్యక్తులపేరు మీద ట్రాక్‌షీట్ రాసి మిల్లర్లతో కుమ్మక్కై లారీలోడ్‌కు రూ.26,436 వరకు రైతులను మోసం చేస్తున్నట్లు రైతులు ఆరో పించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభ మైన నాటినుంచి ఇపనపటివరకు 24లారీల వరి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించినట్లు రైతులు తెలిపారు. దీన్నిబట్టి



రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వరి ధాన్యంలో నిర్వహకలు తూకంలో ఎంత మోసం చేస్తున్నారో అధికారులు గుర్తించి నిర్వా హకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం రైతులకు శాపంగా మారిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేస్తున్నట్లు రైతులు భూక్య మాన్‌సింగ్, బానోతు చంద్రు, ధరావత్ సునీత, వాంకుడోతు అనిత, భూక్య మంగమ్మ, భూక్యరమేష్, బానోతు శ్రీను, మాలోతు బిచ్చ, బానోతుసంజీవ, బానోతు తరుణ్, బానోతు రమేష్ తెలిపారు.



# మావోయిస్టుల కుట్రలను భగ్నం చేసిన పోలీసులు

**- జిల్లా ఎస్పీ వినీత్**

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**



జిల్లాలోని చర్ల మండలంలో ఎన్నికల విధులకు హాజరైన భద్రత బలగాలపై దాడి చేయడానికి నవంబర్ 30వ తేదీ గురువారం నాడు మావోయిస్టులు పెద్దమిడిసిలేరు అటవీ ప్రాంతం రహదారిలో సుమారుగా 40 కేజీల పేలుడు పదార్థాన్ని (ల్యాండ్‌మైన్) అమర్చారు. మావోయిస్టులు పన్నిన కుట్రను పసిగట్టిన పోలీసులు బాంబు స్క్వాడ్ ద్వారా అట్టి ల్యాండ్‌మైన్‌ను గుర్తించి శుక్రవారం ఉదయం నిర్వీర్యం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. నిషేదిత మావోయిస్టు పార్టీ వారి ఉనికిని చాటుకోవడానికి ఎన్ని అడ్డంకులు సృష్టించాలని చూసినా పోలీసులు వాటిని ధైర్యంగా ఎదుర్కోవడం జరిగిందన్నారు. ఎన్నికల విధులకు హాజరై తిరిగి వెళ్లే క్రమంలో భద్రత బలగాలపై దాడికి యత్నించిన మావోయిస్టుల కుట్రను భగ్నం చేయడమైందన్నారు. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలను మావోయిస్టులు బెదిరించి భయభ్రాంతులకు గురి చేసినా కానీ ప్రభుత్వం, పోలీసులపై నమ్మకంతో ఓటింగ్‌కు హాజరై 90 శాతం పోలింగ్ జరిగేలా సహకరించిన ఏజెన్సీ ప్రజలకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన సీఆర్‌పీఎఫ్ బలగాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# ఎన్నికల ఫలితాలపై జోరుగా చర్చలు

## ఆశగా ఎదురుచూస్తున్న ఓటర్లు

*కామేపల్లి, డిసెంబర్ 1 (ప్రభాతవార్త) :*

కామేపల్లి మండల వ్యాప్తంగా ఎన్నికల ఫలితాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఈనెల 3న వెల్లువడనున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చర్చలు ఎడతెరపి లేకుండా సాగుతున్నాయి. పోలింగ్ ప్రక్రియ ముగియడంతో అందరు ఫలితాలపైనే దృష్టి సారించారు. ఇవియంలలో దాగి ఉన్నా అభ్యర్థుల భవితవ్యం పై చర్చలు కొనసాగిస్తున్నారు. ఫలితాలు వెల్లడి కావడానికి మరో రెండు రోజులు అందరు వేచిచూడాల్సి ఉంది. మునుపెన్నడూ ఇంత సుదీర్ఘంగా ఫలితాల కొరకు ప్రజలు, ఓటర్లు వేచి చూడలేదు. ఫలితాలను విడుదలచేస్తే కాని ఉత్కంఠకు తెరపడే విధంగా లేదు. ఓటరు మహాశయులు ఫలితాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే ఫలితాలకు గంటలు సమీపిస్తుండడంతో బరిలో నిలిచిన అభ్యర్థుల గుండెల్లో గుబులు రేగుతుంది. ఉత ్కంఠత నుండి బయట పడేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. ఏది ఏమైనా హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందో, ఎవరిని తిరస్కరిస్తుందో ప్రతి ఒక్కరు గ్రామగ్రామాన, పల్లెపల్లెల్లో, వాడవాడల్లో చర్చలు సాగుతున్నాయి. కొందరు అభ్యర్థుల గెలుపు, ఓటములపై బెట్టింగులు కూడా కాస్తున్నారు.

## టెన్షన్‌తో నిరీక్షణ

*కామేపల్లి, డిసెంబర్ 1 (ప్రభాతవార్త) :*

కామేపల్లి మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఫలితాల కోసం ప్రతి ఒక్కరూ టెన్షన్స్‌తో నిరీక్షిస్తున్నారు. ఇల్లందు అసెంబ్లీ ఎన్నికల తీర్పు ఇవిఎంలలో భద్రంగా దాగి ఉంది. ఫలితాల వెల్లడికి కేవం రెండు రోజుల గడువు మాత్రమే ఉండటంతో ఫలితాలపై ప్రతి ఒక్కరు దృష్టి సారించారు. దీంతో కార్యకర్తలు, నాయకులకు, అభ్యర్థులకు క్షణమొక యుగంగా మారింది. కాలక్షేపం కొరకు పలువురు పలు గ్రామల్లో బెట్టింగులు కూడా చేస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో సైతం గెలుపు, ఓటములపై బెట్టింగులు సాగుతున్నాయి.

## అందరిలోను ధీమా-ఎవరి అంచనా వారిదే

**ప్రజలు ఎవరిని ఆదరిస్తారో, ఎవరిని తిరస్కరిస్తారో 3 వరకు వేచి చూడాల్సిందే**

*కామేపల్లి, డిసెంబర్ 1 (ప్రభాతవార్త) :*

కామేపల్లి మండలంలో అందరిలోను గెలుపు ధీమా కనిపిస్తుంది. ముఖ్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ క్యాడర్‌లలో విజయావకాశాలపై ఆనందం వ్యక్తమవుతుంది. ఈనెల 3న విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తామని ఆయా పార్టీల నేతలు ప్రచారం చేస్తుండడంతో రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోతున్నారు. గ్రామాలు, మండలం వారీగా పోలింగ్ సరళిని పరిగణలోకి తీసుకుంటున్న నాయకులు గెలుపుపై సంతృప్తిని వ్యక్ ్తంచేస్తున్నారు. మొత్తంమీద ఢీ అంటే ఢీ అన్నట్లుగా ప్రధాన పార్టీలు ఉన్నాయి. గెలుపు, ఓటముల నాడి దొరకడం కష్టంగా మారినట్లు విశ్లేషకులు చెపుతున్నారు. అనూహ్యంగా మహిళ ఓటింగ్ పెరగడం, అందులోను మాస్ ఓటింగ్ ఎక్కువగా కనిపించడంతో ముఖ ్యంగా మాస్ ఓటింగ్‌కు గాడ్‌ఫాదర్‌గా పేరుపడిన ఆయా పార్టీల్లోను గెలుపు ధీమా వ్యక్తమవుతుంది. మండలంలో క్రాస్‌ఓటింగ్ కూడా సాగినట్లుగా ప్రచారం జరుగుతుంది. కొందరు కాంగ్రెస్ కూటమి గెలుస్తుందని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. అదే ధోరణిని బిఆర్ఎస్ పార్టీ కూడా వ్యక్తంచేస్తుంది. ప్రతిఒక్కరూ గెలుపు ధీమాను వ్యక్ ్తం చేయడంతో సర ్వత్రా చర్చనీయాంశమౌతుంది. రాజకీయ చైతన్యవంతమైన కామేపల్లి మండలంతోపాటు ఇల్లందు నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో ఎవరిని ఆదరిస్తారో, ఎవరిని తిరస్కరిస్తారో ఈనెల 3వర కు వేచిచూడాల్సిందే.

## ఎగ్జిట్ పోల్స్‌పై చర్చలు

*కల్లూరు, డిసెంబర్ 01, (ప్రభాతవార్త)*

ఓటర్ల నాడిపై చర్చలు వేసి, సర్వే చేసిన గ్రూపులు కాంగ్రెస్‌కు అధిక స్థానాలు వస్తాయని అంచనా వేసి ప్రభుత్వం కూడా ఏర్పాటు చేస్తుందని, పలు సర్వేలు గత రెండు రోజులుగా వెల్లడించడంతో అవి అన్ని నిజం అయ్యేనా..? తారుమారు అయ్యేనా..? అని మండల పరిధిలోని చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, చెన్నూరు, ముచ్చవరం, కల్లూరు, పేరువంచ, బత్తులపల్లి తదితర గ్రామాలలో ప్రధాన పార్టీలలో కార్యకర్తలు, నాయకుల్లో చర్చలు సాగుతున్నవి. అనుకూలంగా ఉన్న ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఒక పార్టీ వారు సంతోషంగా మరో పార్టీ వారు ఈ సర్వేలన్నీ యదార్థం కాదు అంటూ మరో పార్టీ వారు దాటేస్తున్నారు. మండల పరిధిలోని గ్రామాలు, పట్టణంలో కూడలి ప్రాంతాలలో యువతీ యువకులు, ఓటర్లు, నాయకులు, కార్యకర్తలు, నేతల మధ్య చర్చలు కొనసాగిస్తూ ఫలితాలు వచ్చేవరకు ధైర్యంగా ఉండాలని, ఇరువురు పార్టీల వారు సహనం పాటించాలని నాయకులు, కార్యకర్తలకు నేతలు తెలియపరుస్తున్నారు. మరొక పార్టీ వారు విజయోత్సవాలకు సిద్ధమై ఫ్లెక్సీలు, రంగులు సిద్ధం చేసినట్లు కార్యకర్తల్లో చర్చలు కొనసాగుతున్నవి.

# గెలుపు ధీమాలో రాజకీయ పక్షాలు

## కూడికలు, తీసివేతల్లో శ్రేణులు నిమగ్నం

*కామేపల్లి, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):*

ఎన్నికలు ముగియటంతో అభ్యర్థుల గెలుపు విషయమై రాజకీయ పక్షాలు కామేపల్లి మండలంలో ధీమాను వ్యక్తం చేస్తున్నాయి. తమ అభ్యర్థిగెలుపు తధ్యమంటే లేదు మా అభ్యర్థి గెలుపు తధ్యమని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల వారీగా ముఖ్యంగా బూత్‌ల వారీగా పోలైన ఓట్ల విషయమై ప్రధాన పార్టీలు వారి మద్దతు దారులు, అభిమానులు చర్చించుకుంటున్నారు. తమ అభ్యర్థికే ఎక్కువగా ఓట్లు పోలయ్యాయని కొందరు, లేదు తమ అభ్యర్థికే ఎక్కువగా ఓట్లు పోలయ్యాయని మరికొందరు పేర్కొంటున్నారు. గెలుపు విషయమై ప్రధాన రాజకీయ పక్షాలు బాహాటంగా ధీమాను వ్యక్తం చేస్తున్నాయి. ఈవిఎంలో ఫలితాలు దాగి ఉండగా రాజకీయ పక్షాలు మాత్రం మేకపోతు గంబీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. గ్రామ స్థాయి కార్యకర్త నుండి మండల స్థాయి నేత వరకు పోలైన ఓట్లు, అభ్యర్థులకు పడిన ఓట్లుపై కూడికలు, తీసివేతల పనుల్లో నిమగ్నమయ్యారు. అందజేసినన డబ్బులు ఓటర్లందరికీ ప్రధమ, ద్వితీయశ్రేణి నేతలు పంపిణీ చేసారా లేదా ఓటరు మహాశయులు ఏ విధంగా తీర్పు నివ్వబోతు న్నారు.. ప్రత్యర్థి పార్టీలు చేసినా డబ్బు పంపిణీ వలన తమకు లాభమా, నష్టమా అనే విషయమై కూడా ఎడతెరిపి లేకుండా చర్చలు సాగిస్తున్నారు. ఒకవైపు గెలుపుపై ధీమాను వ్యక్తం చేస్తూనే మరోవైపు కూడికలు తీసివేతల్లో నిమగ్నమయ్యారు. గత మూడు రోజులుగా మూసివేసిన మద ్యం షాపులు పోలింగ్ రాత్రి తిరిగి తెరుచుకోవటంతో యమ గిరాకీ ఏర్పడింది. మందుప్రియులు మద ్యం సేవించి ఉత్కంఠ నుండి ఉపశమనం పొందుతున్నారు. ఏదీ ఏమైనా మండల వ్యాప్తంగా పోలైన ఓట్లు, అభ్యర్థులకు పడిన ఓట్లు, ఓటర్ల తీర్పు, ఫలితాల వెల్లడి, అభ్యర్థుల భవితవ్యంపై చర్చోప చర్చలు సాగిస్తున్నారు. దీంతో పోలింగ్ ముగిసిన్నప్పటికీ పల్లెల్లో రాజకీయ ఉత్కంఠత నెలకొనే ఉంది. ఈ నెల 3న ఫలితాల వెల్లడి అయ్యేంత వరకు గ్రామ సీమల్లో ఇదే పరిస్థితి కొనసాగనుంది.

# విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు



*ములకలపల్లి (ప్రభాతవార్త):*

విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు కోపంతో ఊగిపోయాడు. నెల రోజులుగా పాఠశాలకు సక్రమంగా రావడం లేదనే కారణంతో విద్యార్థిని బెత్తంతో కొట్టాడు. వివరాల్లోకి వెళితే ములకలపల్లి మండలంలోని తోగ్గూడెం పాఠశాలలో అదే గ్రామానికి చెందిన వెలకం వరుణ్ తేజ 5వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో గత కొద్ది రోజులుగా వరుణ్ తేజ పాఠశాలకు రావడం లేదని పాఠశాల ఉపాధ్యాయుడు శ్యామ్ నాయక్ శుక్రవారం విచక్షణ రహితంగా కర్రతో విద్యార్థి తొడల భాగంపై కొట్టడంతో బాలుడి ఒంటిపై వాతలు తేలాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి బాలుడ్ని చూసి కన్నీరు మున్నీరై ఉపాధ్యాయుడిని నిలదీశారు. బాలుడి తల్లిదండ్రులు తనపై దాడికి దిగినట్లు ఉపాధ్యాయుడు శ్యాంనాయక్ 100కు కాల్ చేశారు. పాఠశాలకు చేరుకున్న స్థానిక ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి బాలుడి వంటిపై గాయాలు చూసి ఉపాధ్యాయుడిని స్టేషన్‌కు తీసుకువెళ్ళారు.

## -బాలుడి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయలేదు: ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి

తొగ్గూడెం పాఠశాల ఉపాధ్యాయుడు శ్యాం నాయక్ 100 కాల్ చేసి తనపై కొందరు దాడిచేసినట్లు, పాఠశాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొందని చెప్పడంతో నేరుగా అక్కడకు వెళ్లాం. ఉపాధ్యాయుడు వెలకం వరుణ్ తేజపై బెత్తంతో కొట్టిన దెబ్బలకు చలించిన తల్లిదండ్రులు అదే బెత్తంతో ఉపాధ్యాయుడుపై విసిరారు. అక్కడ ఘర్షణ జరిగే అవకాశం ఉండటంతో ఉపాధ్యాయుడిని అక్కడి నుంచి స్టేషన్‌కు తీసుకువెళ్ళాం. బాలుడి తల్లి దండ్రులు కూడా పాఠశాలకు వచ్చారు. ఫిర్యాదు ఇవ్వమని చెప్పాం. ఇరు పక్షాలు రాజీకి వచ్చినట్లు ఒక పత్రం రాసి స్టేషన్‌లో ఇచ్చి వెళ్లారని ఎస్ఐ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## కామేపల్లిలో 84.91 శాతం పోలింగ్ నమోదు

*కామేపల్లి, నవంబర్ 30, (ప్రభాతవార్త) :*

కామేపల్లి మండలంలో గురువారం నిర్వహించిన తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల లో 84.91 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ తెలిపారు. మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన 36 పోలింగ్ బూతుల్లో 84.91 శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా వజయవంతంగా ముగిసినట్లు ఎంపీడీవో కుదుముల విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లకు, పోలింగ్ ప్రశాంతంగా విజయవంతంగా సాగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి తాసిల్దార్ సుధాకార్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎయిడ్స్ పై అవగాహన సదస్సు



*కారేపలి, డిసెంబర్ 1, (ప్రభాతవార్త) :*

మానవజాతిని వణికిస్తున్న ప్రాణాంతక వ్యాధులలో ఎయిడ్స్ ఒకటిని మండల వైద్యాధికారులు తెలిపారు అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మండల వైద్య బృందం ఎయిడ్స్ పై అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మండల వైద్యాధికారి భూక్య సురేష్ వైద్యాధికారిని శ్రేష్టలు మాట్లాడుతూమానవ జాతిని వణికిస్తోన్న ప్రాణాంతక వ్యాధుల్లో ఎయిడ్స్ కూడా ఒకటి. కొన్ని సంవత్సరాల క్రితం నుంచి ఈ వ్యాధికి మందు కనుగొనేందుకు శాస్త్రవేత్తలుపరిశోధనలు చేస్తున్నా ఇప్పటికీ ఎలాంటి ఫలితంకనిపించ లేదన్నారు. అలాగని హెచ్ఐవీ ఏమీ అంటువ్యాధికాదు. ఈ వ్యాధి కేవలం కొన్ని మార్గాల ద్వారా మాత్రమే ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు కొందరు ఎయిడ్స్, హెచ్ఐవిలపై ఉన్న అపోహలకారణంగా ఈరోజుల్లో కూడా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ వారిని దూరం పెడుతూ ఉంటారని తెలిపారు ఇవే కాదు మన సమాజంలో హెచ్ఐవీ గురించి ఎన్నో అపోహలు ఉన్నాయి. వాటిని తొలగిస్తూ వ్యాధి గురించి అందరికీ పూర్తి అవగాహనకల్పించే ఉద్దేశంతోనే ఐక్యరాజ్య సమితి డిసెంబర్ 1 నిప్రపంచ ఎయిడ్స్ దినంగా ప్రకటించిందన్నారు. ఈ సంవత్సరం అసమానతలు నిర్మూలిద్దాం ఎయిడ్స్ని అంతంచేద్దాం మహమ్మారులను తుదముట్టిద్దాం నినాదంతో ఈ వ్యాధిపై పెద్ద ఎత్తున ప్రభుత్వ అవగాహనకల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపులు ప్రారంభం

*కారేపలి, డిసెంబర్ 1, (ప్రభాతవార్త) :*

కారేపల్లి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం పరిధిలో శుక్రవారం పదివేల షాపులను ప్రారంభిస్తున్నట్లు సీఐ జుల్ఫికర్ అన్నారు. ఎక్సైజ్ శాఖ పరిధిలో కారేపల్లి కామేపల్లి, కారేపల్లి, ఏన్కూరు మండలాలలో కలిపి మొత్తం 10 వైన్ షాపులు ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం నిర్ణయించిన వైన్ షాపుల కేటాయింపులు షాపులు దక్కించుకున్న యజమానులు షాపులను తెరవమన్నారు. నూతనంగా షాపులు తెరిచే వారికి ఇండెంట్ ప్రకారం మ

## కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

*కామేపల్లి, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):*

పొంగులేటి శీనన్న చేసిన శపథం మేరకు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, నాయకులు, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని, ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. శీనన్న ప్రతిజ్ఞ మేరకు జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాలలో రావడం పట్ల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పండితాపురంలోఆనందోత్సాహాల నిర్వహించారు. కురుమ యాదవులు పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మోసపోయారని, వారందరి శాపం తగిలిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు బానోతు నరసింహ నాయక్, ధరావత్ లాలు, ఎల్ హెచ్ పి ఎస్ మండలవ అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, దేరంగుల తిరుపయ్య, బండి ఉపేందర్, చల్ల మల్లయ్య, తురక బిక్షం, బాదావత్ నాగరాజు, దొడ్డ వేణు, మేకల లక్ష్మీనారాయణ, చల్ల నాగేశ్వరరావు, బానోతు లక్ష్మ, బండి నాగరాజు, భానోత్ వీరనాగులు, రవి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ టెస్ట్-2024 గోడ పత్రిక ఆవిష్కరణ

**కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో డిసెంబర్ 22న శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించబడే అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్-2024 గోడ పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గణిత శాస్త్రం చాలా ప్రాముఖ్యమైనదని, వివిధ పోటీ పరీక్షలకు ఉపకరిస్తుందని, తద్వారా విజయం సాధించడం చాలా సులువుగా ఉంటుందని అన్నారు.

## దాడిచేసిన వారిపై కేసు నమోదు

**నెక్కొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

దాడి చేయడానికి యత్నించిన కొంత మంది వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని రెడ్లవాడ గ్రామంలో శుక్రవారం నెలకొంది. వివరాల్లోకి వెళితే బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పోలింగ్ రోజు గురువారం రెడ్లవాడ గ్రామంలోని 262 పోలింగ్ బూత్ వద్దకు పర్యవేక్షణ నిమిత్తం వచ్చినప్పుడు అక్కడ ఉన్న ఆవుల శ్రీనివాస్, దూదిమెట్ల రాజు, దూదిమెట్ల కొమురయ్య, గుండెబోయిన దేవేందర్, సుంకరబోయిన రాజశేఖర్, రావుల వేణు, బాదవత్ సూర్య, మాలోతు వెంకన్న కొందరు వ్యక్తులు ఎలక్షన్ ఏజెంట్ అయిన పెద్ది స్వప్నను పోలింగ్ స్టేషన్‌లోనికి పోనివ్వకుండా అడ్డుకొని దాడి చేశారు. కాగా ఇట్టి ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ జానీపాషా పేర్కొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం




**నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

మనం చేసే రక్తదానం ఆపద సమయంలో మరొకరికి ప్రాణదానం అవుతుందని ఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు ఎర్రబోయిన రాజేష్, స్వయం కృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్‌లు అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణ డఫోడిల్స్ హైస్కూల్‌లో మెగా రక్తదాన శిబిరంను పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో మొగిళిచర్ల రామసేవక్ 12వ సారి రక్తదానం చేశారు. వారిని పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ప్రశంస పత్రంతో పాటు టిఫిన్ బాక్స్ అందించి అభినందించారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నెక్కొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన 2004-2005 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు అందరు తమ స్నేహితుడు అయినా మాలోతు స్వామి ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపుతూ వారి కుటుంబానికి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మిత్రుల బృందం ఆర్థిక సహాయంగా యాభై వేల రూపాయలు కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, సర్పంచ్, డా. రఘుమోహన్, శ్రీను, రమేష్, రాజశేఖర్, రవి, రంజిత్, రవీన్, రఘు, అళ్వార్, అశోక్, వెంకటేష్, సృజన శ్రీకాంత్ మిత్రబృందం ఉన్నారు.

## ప్రాణాంతక వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చెన్నారావుపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. డిసెంబర్ 1 ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణంలో వైద్యాధికారిని మాట్లాడుతూ ఈ వ్యాది అంటు వ్యాది కాదని అంటించుకునే వ్యాది అన్నారు. నాటికి నేటికి ప్రజలు వ్యాది పట్ల చైతన్యవంతం అయ్యారన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకొని సలహాలు పాటించాలన్నారు. ఏయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలన్నారు. వ్యాదిసోకిన ఆందోళన చెందవద్దని సకాలంలో చికిత్స పొంది మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, సూపర్‌వైజర్ రామ్మేల్, స్టాఫ్ నర్సు స్వరూపరాణి, సిబ్బంది శివాజీ, వెంకట్‌రెడ్డి, సార్య, కవిత, పుష్ప పాల్గొన్నారు.

**జయముఖి కళాశాల ఆధ్వర్యంలో..**

కాగా స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఫార్మసి కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, బ్యానర్లు చేబూని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవమూర్తి, అధ్యాపకురాలు శ్వేత, ప్రోగ్రాం ఆఫీసర్ అశ్విన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య ఆశయాలను కొనసాగిద్దాం

**నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త**



తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కృషయ్య ముదిరాజ్ ఆశయాలను కొనసాగిద్దామని బీసీఎస్సి రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు డాక్టర్ గుండాల మధన్‌కుమార్ అన్నారు. కృష్ణయ్య 14వ వర్ధంతి సందర్భంగా బీఎస్పి నర్సంపేట క్యాంపు కార్యాలయంలో పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పి రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మధన్‌కుమార్‌మాదిరాజ్ అన్నారు. పోలీస్ కృష్ణయ్య తొలి అమరుడు అనే గౌరవాన్ని దక్కకుండా కేసిఆర్ కుటుంబం అడ్డు, రానున్న బహుజన రాజ్యంలో పోలీస్ కృష్ణ గారి కుటుంబాన్ని తగిన గౌరవాన్ని తగిన సహాయాన్ని అందిస్తామని అన్నారు. పోలీస్ కృష్ణయ్య ఆశయాలు అమలయ్యే విధంగా చూస్తామన్నారు. అదేవిధంగా తెలంగాణ కోసం అమరులైన 1200 మంది కుటుంబ సభ్యులకు వారి కుటుంబ సభ్యులకు పెన్షన్ అందేవిధంగా చర్యలు తీసుకుంటామని ఉద్యమకారులకు ఆర్థిక సహాయంతో పాటు వారిపై ఉన్న కేసులను ఎత్తివేసే విధంగా పోరాటం చేస్తామని అన్నారు. వారి బీసీ, ఎస్సీ, ఎస్టీ సంబంధించిన పోరాట యోధులకు గౌరవించి వారి ఆశయాలకు అనుగుణంగా పార్టీ పనిచేస్తుందన్నారు. డివిజన్ అధ్యక్షులు బుర్రి సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, మహిళా కన్వీనర్ గాదం స్వప్నయాదవ్, బీఎస్పి నాయకులు ఒంటేరు రాములు, తనువుల శ్రీకాంత్, వెండికుమార్, నగేష్, లక్కస్వామిముదిరాజ్, బస్సు అశోక్, మాధవి, భారతి, రాకేష్, క్రాంతి, ముద్రబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్టీసి కండక్టర్ కిష్టయ్య పదవీ విరమణ

**నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభావార్త**

ఆర్టీసి నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్ సోమ కిష్టయ్య పదవీవిరమణ డిపో మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగింది. మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి గ్రామానికి చెందిన నర్సంపేట డిపో కండక్టర్ సోమ కిష్టయ్య- నీరజ దంపతులకు డీఎంకే ప్రసూనలక్ష్మి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కండక్టర్ జీవిత విశేషాలు, ఉద్యోగ జీవితం గూర్చి సహోద్యోగి గొలనకొండ వేణు రాసి తయారు చేయించిన బయోగ్రఫి జ్ఞాపికను డీఎం ప్రసూనలక్ష్మి చేతుల మీదుగా కిష్టయ్య దంపతులకు అదజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం



జె.భవాణి, సూపరిడెంట్ ఎంవిడి రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, శ్రీనివాస్, తిరుపతిరావు, బొడిగె రాజు, వేమునూరి గణేషన, మమేషన, జానీ, ఉద్యోగులు, పాల్గొన్నారు.




## జమాతే ఇస్లామే హింద్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల సారపాక పట్టణంలోని మస్జిదే దావత్ మసీద్‌లో జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం మహిళలకు దుప్పట్లును శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జమాతే ఇస్లామిక్ హింద్ పట్టణ అధ్యక్షులు ఇషాక్ మాట్లాడుతూ.. ఇస్లాం ఐదు మూలస్తంభాలలో నాలగవది జకాత్, జకాత్ అనగా శుద్ధి తన ఆదాయాన్ని శుద్ధి చేసుకోవడం, అనగా తన ఆదాయంలో కొంత భాగాన్ని అవసరమున్నవారికి పంచి లేదా సహాయం చేసి తన సంపదను ధార్మికం చేసుకోవడం, ప్రతి ముస్లిం తన సాంవత్సరిక ఆదాయంలోని ధనములో 2.5 శాతం అల్లాహ్ మార్గంలో అవసరమున్నవారికి లేదా పేదవారికి సహాయం చేయాలి అన్నారు. అలా కొంతమంది ముస్లిం సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హిందూ సారపాక పట్టణ కమిటీ సభ్యులు జహీర్ బాష, సైదుద్దీన్, ఇబ్రాహీం, హఫీజ్, ఇమ్రాన్, షేక్ అబ్దుల్ సలీం పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీరామమాలధారణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం శ్రీరామ చంద్రస్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని అనేకమంది రామభక్తులు శ్రీరామ మాలను ధరించి దీక్షను స్వీకరించారు. ముందుగా ఉదయమే పవిత్ర గౌతమీ నదిలో పుణ్యస్నానమాచరించి దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామిని, శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని, శ్రీసీతారామలక్ష్మణులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకస్వామి భద్రుని కోవెలలో ప్రత్యేక



పూజలు జరిపి మాలధారులకు మాలను ధరింపజేశారు. అనంతరం మాలను ధరించిన మాలధారులు శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ మూడు ప్రదక్షణలు గావించి అంతరాలయంలోని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం కూడా శ్రీస్వామి వారిని దర్శించుకుని మాలధారణ పూజలు నిర్వహించారు.

# కారు ప్రమాదంలో మహిళ మృతి

**- న్యాయం చేయాలని బంధువుల ఆందోళన**

ప్రభాతవార్త- బాలసముద్రం

ఓ మహిళను కారు ఢీకొట్టగా అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. హనుమకొండ నగరంలోని కాజీపేటలో గల సెయింట్ గాబ్రియల్ స్కూల్ నుండి బయటికి వచ్చి బైక్ ఎక్కబోతున్న కవిత అనే ఓ మహిళను ఎక్సైజ్ సిఐ శరత్‌కొడుకు వంశీ అతివేగంగా టీఎస్03ఎఫ్ఏ9881 అనే నెంబర్ గల కారుతో మహిళను గుద్దాడు. దీంతో కవిత అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా తమకు న్యాయం చేయాలని ఫాతిమా నగర్ జంక్షన్‌లో మృతురాలి బంధువులు ధర్నా చేసి భారీగా ట్రాఫిక్ జామ్ చేపట్టారు. పోలీస్ అధికారి కొడుకని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని బంధువులు ఆరోపిస్తున్నారు.



# పరకాలలో విజయం బిజెపిదే



**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి**

పరకాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త

టిఆర్ఎస్ అరాచక పాలనకు విసుగెత్తిన ప్రజలంతా బిజెపికి ఓటు వేశారని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. బిజెపి గెలుపుతో పరకాలను చక్కదిద్దుతామని బిక్షపతి హామీ ఇచ్చారు. శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్‌రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి మాట్లాడుతూ పరకాలలో ఎమ్మెల్యేగా బిజెపి అంతిమ విజయం సాధిస్తుందని అన్నారు. అస్తవ్యస్తంగా పరకాలను అభివృద్ధి పథంలో నడిపించే విధంగా బిజెపి పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను వ్యతిరేకిస్తూ ప్రజలు మార్పు కోరు కుంటున్నారని ప్రజలంతా బిజెపి పార్టీని గెలిపించేందుకు కృషి చేశారని అన్నారు. ఆ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను నమ్మకుండా బిజెపి పార్టీ వైపే ఉన్నారని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది బిజెపి పార్టీ పుంజుకుందన్నారు. బిజెపి పార్టీ గెలుపుకు కృషి చేసినా బిజెపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, దేవు సాంబయ్య, సిరంగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపి పార్టీ గెలుస్తుందని, గెలవడంతోనే పార్టీలకతీతంగా పరకాల అభివృద్ధికి కృషి చేస్తుందని గుర్తు చేశారు.

# విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి



గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త

విద్యుద్ఘాతానికి గురై పాడిగేదె మృతి చెందిన సంఘటన మండలంలోని భూపతిపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో పోగుల కొండయ్యకు చెందిన పాడిగేదె శుక్రవారం ఉదయం మేత కోసం వెళ్లిన సమయంలో మార్గమధ్యంలో విద్యుత్ వైర్లు తగిలి విద్యుద్ఘాతానికి గురికాగా గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడిగేదె విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. కాగా విద్యుత్‌శాఖ నుండి ఆర్థికసాయం అందజేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# యువకుడు ఆత్మహత్య

గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన మట్టెవాడ నవీన్ (25) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగింది. నవీన్ గత కొన్ని సంవత్సరాలుగా ఫోటోగ్రాఫర్ వృత్తిలో కొనసాగుతున్నాడు. కాగా శుక్రవారం తన ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడడంతో గుర్తించిన స్నేహితులు, కుటుంబ సభ్యులు స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నవీన్ మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఆర్థిక సమస్యల నేపథ్యంలోనే జీవితంపై విరక్తి చెందిన నవీన్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా స్థానికులు భావిస్తున్నారు. నవీన్ మృతి పట్ల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేసారు. సర్పంచ్ రమేష్‌నాయక్‌తో పాటు పలువురు నవీన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వామ్మో.. వానారాలు..!



**- ఇళ్లలోకి చొరబడుతున్న వానరాలు**

**- బెంబేలెత్తుతున్న పరకాల పట్టణ వాసులు**

పరకాల- ప్రభాతవార్త:

వాన సైన్యం దాటికి పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు గుంపులు గుంపులుగా కోతులు ఇళ్లలోకి వస్తున్నాయని పలు కాలనీల వాసులు ఆందోళ వ్యక్తం చేస్తున్నారు. పరకాల పట్టణంలోని ఆకులవాడ రాంనగర్, వెల్లంపల్లిరోడ్డులో వానరాల సంచారం, వాటి ఆగడాలు అధికంగా ఉన్నాయని ఆ కాలనీ వాసులు చెప్తున్నారు. ఆదమరిచి ఇళ్ల తలుపులు తెరిచి ఉంచితే కోరులు నేరుగా ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఇళ్లలోని నిత్యవసర సరుకులు తినే పదార్థాలు పట్టుకోవడం... చెల్లాచెదురు చేయడం, అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే దాడి చేయడం చేస్తున్నాయని కాలనీ వాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పరకాల పట్టణ ప్రజలు పురపాలక సంఘం అధికారులకు పిర్యాదు చేసినప్పటికి పట్టించుకోలేదని వారు వాపోతు న్నారు. చిన్న పిల్లలు ఉన్న ఇళ్లలో అయితే తలుపులు, కిటికీలు మూసివేసుకొని నాలుగు గోడల మధ్య బిక్కుబిక్కుమంటున్నారు. పట్టణం లో ఎవరైనా రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్నా వారివద్ద తినే పదార్థాలు ఉంటే వారిపై దూకి వాటిని పట్టుకుపోయిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వానరాల బెడద నుంచి తమను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల ఫలితాలపై జోరుగా చర్చ

**- గెలుపై ఎవరి ధీమా వారిదే - రంగంలోకి దిగిన బెట్టింగ్ రాయుళ్లు**

**- మండలాల వారిగా సర్వేలు**



పరకాల- ప్రభాతవార్త:

శాసన సభ ఎన్నికల సమయం ముగిసింది. అభ్యర్థుల భవితవ్యం ఈవిఎంలలో నిక్షిప్తమై ఉంది. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు గెలుపోటములపై బేరీజు వేసుకుంటున్నారు. ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. విజయావకాశాలు ఎవరికి ఉంటాయనే చర్చ రసవత్తరంగా సాగుతోంది. ఇదే అదనుగా బెట్టింగ్ రాయుళ్లు రంగంలోకి దిగారు. మండలాల వారిగా సర్వే రిపోర్టులు తెప్పించుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ఫలితాల వెల్లడికి మరో 24గంటల సమయం ఉండటంతో ఎక్కడ ఇద్దరు ముగ్గురు కలిసినా ఎన్నికల ఫలితాలపైనే చర్చ జరుగుతుంది. మరోవైపు బెట్టింగ్ రాయుళ్లు జోరుగా పందేలు కాసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈ సారి పరకాల అసెంబ్లీ అభ్యర్థిగా ఎవరు నిలుస్తారనే చర్చ నియోజకవర్గంలో హాట్‌టాపిక్‌గా మారింది. బిఆర్ఎస్ నుంచి చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ నుంచి రేవూరి ప్రకాష్‌రెడ్డి, బిజెపి నుంచి డాక్టర్ కాళీ ప్రసాద్ తలపడ్డారు. గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ లోలోన కొంత ఫలితాలపై ఆందోళన చెందుతున్నట్లు కనిపిస్తుంది. కార్యకర్తలు, సన్నిహితులతో తమ ఫలితాలు ఎలా ఉండబోతున్నాయని ఆరా తీస్తున్నారు. ఆయా పార్టీలకు చెందిన గ్రామ, మండల స్థాయి నాయకులకు కలిసి ఎక్కడ తమకు ఎన్ని ఓట్లు వస్తాయనే సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. పోలింగ్ కేంద్రాల్లోని ఏజెంట్ల ద్వారా పోలింగ్ సరళిపై లెక్కలు వేస్తున్నట్లు సమాచారం. ఓట్ల లెక్కింపులో విజయం దక్కుతుందా అపజయం మూట కట్టుకోవాల్సి ఉంటుందా అన్న అంతర్మథనంలో నేతలు ఉన్నారు. అయితే బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన డాక్టర్ కాళీప్రసాద్ గట్టి పోటీ ఇచ్చారని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు పందెంరాయుళ్లు అభ్యర్థుల గెలుపోటములపై ప్రైవేటు వ్యక్తుల ద్వారా, సోషల్ మీడియా ద్వారా మండలాల వారిగా సర్వేలు చేయిస్తున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా పరకాల ప్రజలు ఈ సారి ఎవరికి పట్టం కడతారనే చర్చ మాత్రం జోరుగా సాగుతుంది.

# కుంకుమేశ్వర ఆలయంలో అన్నదానం



పరకాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని శ్రీభవాని కుంకుమేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని పూజారి కోమాళ్ళపల్లి సంపత్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం ప్రారంభం నుండి ఆలయంలో నిత్యం మహాఅన్నదాన కార్యక్రమాలను దాతల సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. నిత్య అన్నదాన కార్యక్రమాలో భాగంగా శుక్రవారం బొజ్జం నర్సక్క ఆనందం దంపతులు అన్నదానం, అల్పాహార కార్యక్రమదాత భూషి భారతి-ప్రభాకర్‌రెడ్డి దంపతులు సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌తో పాటు ధర్మకర్తల మండలి ఆలయ వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.




# సీపీఐ అభ్యర్థి గెలుపు ఖాయం

## - విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



**చుంచుపల్లి, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సీపీఐ అభ్యర్థి గెలుపు ఖాయమని, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అత్యధిక మెజార్టీతో గెలుస్తారని కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, డాక్టర్ శంకర్ నాయక్, దేవీప్రసన్నలు అన్నారు. మండలంలోని విద్యానగర్ పంచాయతీలో ఉన్న పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా సీపీఐ పార్టీకి కేటాయించడం అందుకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పొంగులేటి శ్రీనివాసరావు సూచనల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తమ పార్టీ అభ్యర్థిగా భావించి పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ గత కొన్ని రోజులుగా పొత్తులో ఉన్న పార్టీల సమన్వయంతో పనిచేసి కూనంనేని విజయం సాధించే దిశగా పనిచేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీలో స్థానాలు గెలుచుకొని అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఈ సమావేశంలో గిడ్ల పరంజోనయతిరావు, రాజ్యలక్ష్మి, పోలు, శివప్రసాద్, పెద్దబాబు, చిన్ని, సుందర్‌లాల్ కోరి, బలప్రసాద్ పాసి, పాల సత్యనారాయణ రెడ్డి, వనమా రాము, ఆయుబ్‌ఖాన్, కనకరాజు, చంద్రశేఖర్, రాం నాయక్, లక్ష్మణ్ అగర్వాల్, నిషేర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పెనగడప పీహెచ్‌సీలో ఎయిడ్స్ డే



**చుంచుపల్లి, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:**
మండలంలోని పెనగడప పీహెచ్‌సీలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ డేను నిర్వహించారు. సీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నేహా అమ్రిన్, డాక్టర్ గీతామాధురిల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది అందరూ కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఈవో, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆస్పత్రి సిబ్బంది, పీహెచ్‌సీ ఫీల్డ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## మహిళా కళాశాలలో ఎయిడ్స్‌డే




**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:**
స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు, వలంటీర్లు ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ నినాదాలతో ర్యాలీగా వెళ్లి సింగరేణి హెడ్డాఫీస్ వదనద మానవహారం చేశారు. ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి నివారణలో ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చేయాలని ప్రిన్సిపాల్ శారద అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు సునీత, ఆశాజ్యోతి, సుమలత పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో ఎయిడ్స్‌డే ర్యాలీ

**చంద్రుగొండ, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:**
మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్లు తనూజ, డాక్టర్ వెంకట్ ప్రకాష్, డాక్టర్ ప్రవీణ్, ఎస్ఎన్ లక్ష్మి ప్రసన్నల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ర్యాలీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ చంద్రకళ, ఫార్మాసిస్టు లక్ష్మి, జ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్లు ఇమామ్, పద్మ, ఏఎన్ఎంలు పద్మ, శ్రీదేవి, జ్యోతి, పుల్లయ్య, రాధ, జి.శాంతి, సుజాత, సక్కుబాయి, సునీత, చంద్రకళ, హెచ్‌ఏ శ్రీను, ఎల్‌టీ కిరణ్, సాయి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.




## సింగరేణి ఉద్యోగి సతీమణి మృతికి టీబీజీకేఎస్ సంతాపం



**కొత్తగూడెం, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:**
టీబీజీకేఎస్ నాయకుడు శ్యాంబాబు సతీమణి జమున (55) అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ నాయకులు ఎండీ రజాక్ ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రామవరం ఎస్‌సీబీ నగర్‌లో ఉన్న వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. ఆయన వెంట గౌస్, చిలక రాజయ్య, పోశం శ్రీను, భరత్, కవిరాజ్, రెహమాన్‌లు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## విజయం కాంగ్రెస్‌దే



**చంద్రుగొండ, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఆ పార్టీ మండల నాయకులు సారేపల్లి శేఖర్ అన్నారు. చంద్రుగొండలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వంతో విసిగి పోయారని, ఈ క్రమంలోనే మార్పు కోరుకున్నారని అన్నారు. పార్టీ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే, రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు విశ్వసించారన్నారు. పలు సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ సర్వేలు కాంగ్రెస్ పార్టీ గెలుపును సూచిస్తున్నాయన్నారు. రాత్రి వరకు క్యూలైన్‌లో నిల్చొని మరీ ప్రజలు ఓటు వేశారని ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పాఈర్ట నాయకులు బానోత్ రాముడు, ఎండీ జాకీర్, బీలు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితుడికి ఆర్థిక సహాయం



**చంద్రుగొండ, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:**
మండల కేంద్రం చంద్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 ఏడాది పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి స్నేహితుడికి శుక్రవారం రాత్రి ఆర్థిక సాయం అందించారు. చంద్రుగొండలో ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న ఎం. ఉమామహేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. ఇతర ప్రాంతాల్లో ఉంటున్న అతడి స్నేహితులు సమాచారం తెలుసుకొని అతడికి వైద్య సదుపాయం కోసం రూ.35 వేలు ఆర్థికంగా సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కడియాల నాగేశ్వరరావు, ఎండీ రఫీక్, దారా రమేష్, వేణు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి

మహబూబాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో ఈ నెల 3న ఆదివారం ఉదయం 8గంటలకు చేపట్టే కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా పోలీస్ అధికారులతో కలసి పరిశీలించారు. ఉదయం 8గంటలకు కౌంటింగ్ మొదలవుతుందని 6గంటలకే పాత్రికేయులు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. ముందుగా కౌంటింగ్ ఏర్పాట్లు ప్రణాళికబద్ధంగా మ్యాపు రూపంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. బారికేడ్‌లను పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కేంద్రాలను సూచించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రం ఆవరణలోకి ఇతరులను అనుమతి ఇవ్వరాదన్నారు. పనులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కౌంటింగ్ సిబ్బందికి మైక్రో అబ్జర్వర్‌లకు ఈ నెల 2న ఉదయం 10గంటలకు ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ సమావేశంలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. సెల్‌ఫోన్‌లు కౌంటింగ్ కేంద్రాలలోనికి అనుమతించబోమన్నారు. పార్టీ ప్రతినిధుల ఏజెంట్లకు ఐడికార్డులు జారీ చేసేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. మీడియా పాయింట్ ఏర్పాట్లను



డిపిఆర్ఓ చూడాలని తెలియజేస్తూ మైకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీడియా సెంటర్‌లో ఎల్ఈడి ఏర్పాటు చేయాలని గ్రౌండ్ వాటర్ అధికారి, ఎన్నికల నోడల్ అధికారి సురేష్‌ను ఆదేశించారు. పోలీస్ అధికారుల సూచనల మేరకు వాహనాలన్నింటిని డిగ్రీ కళాశాలలో నిలిపివేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారుల వాహనాలు మాత్రమే కౌంటింగ్ కేంద్రం ఆవరణలోకి అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, డోర్నకల్, మహబూబాబాద్ రిటర్నింగ్ అధికారులు నర్సింహరావు, అలివేలు, నోడల్ అధికారులు సుధాకర్, సూర్యనారాయణ, డిఎస్పి సత్యనారాయణ, ఇంజనీరింగ్ అధికారి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో బీఆర్ఎస్‌పార్టీ గెలుపు తథ్యం

జనగామ, డిసెంబర్1,ప్రభాతవార్త

జనగామలో బీఆర్ ఎస్‌ను గెలిపించు కోబోతున్నారన్నారు. రాత్రనక, పగలనక పార్టీకోసం పనిచేసిన శ్రేణులకు శిరస్సు వంచి వందనం చేశారు. నియోజక వర్గంలో ప్రచారం ఒక ప్రణాళికాబద్ధంగా జరిగిందని, 131గ్రామా లు, రెండు పట్టణాలు, ఎనిమిది మండల కేంద్రాల్లో ఇంటింటికి వెళ్లి ముఖ్య నాయ కులతో కలిసి ప్రచారం చేశామ న్నారు. పట్టణం లోని మేధావులు, న్యాయ వాదులు, డాక్టర్లు అంతా తనవైపు ఏకపక్షంగా ఉన్నారని, చాలా గౌరవప్రదంగా బీఆర్ఎస్‌పార్టీ గెలువ బోతుందని, ఇందులో ఎవరికీ కించిత్ అను మానం కూడా లేదన్నారు. ఓటర్లను ప్రతి పక్షాలు ప్రలోభపెట్టాలని, బెది రించా లని చూసినా విచక్షణతో ఓటువేశారని, జనగా మలో తన గెలుపు తథ్యమనే నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వం మీద టీచర్లు, ఉద్యో గులకు కొంత బేధభావం ఉన్నప్పటికీ తనకు చాలామంది సలహాలు, సూచనలు అంద చేశారన్నారు. పార్టీ కార్య కర్తలు కాలికి బలపం కట్టుకుని పనిచేశారని, నా నామ్మ కాన్ని ప్రజలు వమ్ము చేయట్లేదని అను



కుంటు న్నాన న్నారు. ప్రచారంలో భాగంగా తాను ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరు స్తానని ఈ సందర్భంగా పల్లా తెలిపారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన మిత్రులు తనకోసం పనిచేశారని, ఇక బీజేపీకి తాడుబొంగరం లేని పార్టీ అని, చిన్నపిల్లాడిగా బీజేపీ అభ్యర్థి విజ్ఞతతో ఉండాల్సిందిపోయి కార్యకర్తలతో కలిసి మా కార్యకర్తను కొట్టి తనను కొట్టిన విధంగా ఫీల్ అయ్యా రని ఎద్దేవా చేశారు. అదేవిధంగా సీపీఎం నాయ కుడు గుండాలాగ ప్రవర్తించా డని, ఏదైనా జరిగితే ఎన్నికల అధి కారులకు ఫిర్యాదు చేయకుండా భౌతికదాడులకు దిగడం హేయనీయం అన్నారు. కార్యకర్తలపై దాడి చేసిన వారిపై కేసులు పెట్టినట్లు, వారిపై చర్యలు తీసుకునేలా చూస్తా మని, ఎన్నికల అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిర్భయంగా ఆలోచించి మా గెలుపులో ప్రజల గెలుపు కూడా ఉంటుందని పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, రైతుబంధు సమితి అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి ఏబేలు పాల్గొన్నారు.

# హెచ్ఐవి నియంత్రణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర గణనీయం

ప్రభాతవార్త- సుబేదారి:

హెచ్ఐవి నియంత్రణలో అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముఖ్య పాత్ర పోసిస్తున్నాయని అదనపు జిల్లా వైద్య అధికారి డా.బి. సాంబ శివరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినము సందర్భంగా కంట్రోల్ సొసైటి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, హనుమ కొండ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యక్ర మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాల యంలోని సమావేశ మందిరంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి నియంత్రణలో అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముఖ్య పాత్రపోషిస్తున్నాయని వ్యాధిగ్రస్తులకు కావాల్సిన వైద్యపరమైన సదుపాయాలను అందిస్తామని వారి ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళుతామన్నారు. హెచ్ఐవి నాలుగు విధాలుగా మాత్రమే సోకుతుందని అవి అసురక్ష లైంగిక సంబందాల ద్వారా, కలుషితమైన సూదులు, సిరంజీల ద్వారా, కలుషితమైన





రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి సోకుతుందని కావున ప్రతి గర్భిణీ స్త్రీకి సాధారణ పరీక్షలతో పాటు నియంత్రణలో భాగంగా గురువారం అడల్ట్ ఫ్రెండ్లీక్లీనిక్స్, మొబైల్ హెల్త్ క్లినిక్స్, కౌమార దశలో గల బాల, బాలికలకు ఔట్‌రీట్ క్యాంప్ నిర్వ హించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.మధన్ మోహన్ రావు, అదనపు జిల్లా వైద్యా ధికారి స్వాగత ఉపాన్యాసం చేస్తూ జిల్లాలో జరుగుతున కార్యక్రమాల వార్షిక నివేదికను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్‌వో డా.యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డా.ఉమాశ్రీ, డా.వాణిశ్రీ,

డా.హిమబిందు, రవీం దర్, కరుణమైత్రి, సొసైటి జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్‌రెడ్డి, పరిపాలనాధికారి చంద్రకళ, డాప్కో మేనేజర్ స్వప్న, మాధురి, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమారి, హెచ్ఈఈవో చంద్రశేఖర్, హెచ్ఈవో సందెల శ్రీనివాస్, డిప్యూ టీ డెమో ప్రసాద్, డాప్కో సిబ్బంది రమేష్, కమలాకర్, కరుణమైత్రి రుద్రమదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా సాగడంలో భాగస్వాములైన వారందరికి కృతజ్ఞతలు

మహబూబాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సజావుగా సాగుటలో భాగస్వాములైన వారందరికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు పోలింగ్‌కు పెద్దఎత్తున తరలివచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడం ఓటర్లలో పెరిగిన చైతన్యంగా పెర్కొన్నారు. ప్రజాస్వామ్యంపై మరింత నమ్మకాన్ని పెంచారని ఇది సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరికి తెలియజేసినందుకు ప్రతి ఒక్కర్ని అభినందిస్తున్నానన్నారు. ఆదర్శవంతంగా పోలింగ్ కేంద్రాలను తీర్చిదిద్దడమే కాక సహకారం అందించిన సిబ్బందికి ఈ మహాయజ్ఞంలో భాగస్వాములైన పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కారుకు ఓటు వేసిన
# ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



హనుమకొండ పశ్చిమ నియోజకవర్గంలో కారును బలపరుస్తూ ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు పేరు పేరున ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన ఎన్నికల్లో 2,86,000 ఓటర్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఓటు వేశారని తెలిపారు. ఓటింగ్ పాల్గొన్న ఓటర్లందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నా గెలుపు కోసం అహర్నిషలు కష్టపడిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో కన్నా ఈ సారి భారీ మెజార్టీతో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాతా మరింత బాధ్యతయుతంగా సేవ చేస్తానని తెలిపారు. హనుమకొండ నగరంలో అనేక మౌళిక సదుపాయాలు సమకూరుస్తామని హామి ఇచ్చారు. ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారం చేపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. గులాభి శ్రేణులకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 66 అసెంబ్లీ స్థానాలు గెలవడం ఖాయమని, 40వేల పై చిలుకు మెజార్టీతో గెలుస్తామని భరోసా వ్యక్తం చేశారు.

# వరిగడ్డిని కాల్చొద్దు కంపోస్టు చేయండి

రాయపర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



రైతన్నలారా మీ విలువైన నేల సంపదను ఇలా గడ్డి కాల్చడం ద్వారా భూమిలోని కణజాలు, లవణాలు ఈ గడ్డిని కాల్చడం ద్వారా పాడైపోతాయని నెల నిస్సారమవుతుందని పర్యావరణ ఉద్యమకారులు రావుల భాస్కరరావు రైతన్నలు కోరారు. పంట పొలాలను సందర్శిస్తూ రైతన్నలతో మాట్లాడుతూ కేవలం రెండు మూడు పంటలు ఇలా వరిగడ్డిని కాల్చడం ద్వారా పూర్తిగా నెల నిస్సారమైపోయి పంటలు పండడానికి అనుకూలంగా ఉండకుండా అతి తక్కువ దిగుబడి చీడపీడనం తట్టుకునేటువంటి పంటలు పండకుండా పోతాయని చవిటి నేలలుగా మారుతాయని లవణాలు సాంద్రత ఎక్కువ అవుతుందని, ఖనిజాలు లేని భూమిగా సూక్ష్మ పోషకాలు లేని భూమిగా మారుతుందని ఆయన అన్నారు. నేల కాలుష్యం వాయుకాలుష్యం, భూమి నిస్సారం అవడం జరుగుతుందని భవిష్యత్తులో భూమి పంటలు పండకుండా మారిపోతుందని ఆయన రైతన్నలకు సూచించారు. దీనికి బదులుగా వరిగడ్డికి పొలంలో వెంటనే నీరుపెట్టి వరిగడ్డి కుళ్లిపోయేటట్టుగా చేయాలని తదానంతరం సూపర్ ఫాస్ట్ చల్లడం ద్వారా వేగంగా కుళ్లిపోయి భూమికి జవసత్వాలు వస్తాయని సహజమైన ఎరువులు అందిచినట్లు అవుతుందని రైతన్నలకు సలహా ఇచ్చారు.

# కౌంటింగ్ సిబ్బంది ఉదయం ఆరు గంటలకే చేరుకోవాలి





## - స్ట్రాంగ్ రూమ్‌కు సీల్ వేయించిన కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**
ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని, ఇక మిగిలింది కౌంటింగ్ మాత్రమేనని, కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది ఆదివారం ఉదయం 6 గంటలకు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను, కౌంటింగ్ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌కు చేరిన ఈవీఎంలను దగ్గరుండి ఆమె పరిశీలించారు. దగ్గరుండి సిబ్బందితో స్ట్రాంగ్ రూమ్‌కు సీల్ వేయించారు. కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం అవుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.



# పినపాక నియోజకవర్గంలో పోలింగ్ 80.13 శాతం నమోదు

## -పినపాక రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 1ః**
పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో 80.13 శాతం పోలింగ్ నమోదైనట్లు పినపాక రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ శుక్రవారం తెలిపారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా 1,98,402 మంది ఓటర్లు ఉండగా 1,58,979 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 78530 మంది పురుషులు, 80446 మహిళలు, ఇద్దరు ఇతరులు మొత్తం 1,58,979 మంది ఓటు హక్కును వినియోగించుకోగా పోలింగ్ 80.13 శాతం నమోదైంది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటింగ్ తుది సమయాన్ని సాయంత్రం 4 గంటలకు కుదించడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభ సమాయానికి ముందే పలు కేంద్రాల వద్ద ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం 4 గంటల వరకే ఓటు హక్కును వినియోగించుకునేలా ఏజెన్సీ ప్రాంతాల్లోని ఓటర్లకు ఎలక్షన్ కమీషన్ గడువు విధించగా పలు పోలింగ్ కేంద్రాల్లో గడువు ముగిసే సమయానికి కూడా ఓటర్లు పెద్ద ఎత్తున క్యూలైన్‌లో బారులు తీరి ఉండడంతో పోలింగ్ కేంద్రంలోకి తుదిగడువు ముగిసే సమయానికి చెరుకున్న ప్రతి ఒక్క ఓటరుకు ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పించాలన్న ఎన్నికల నియమావళికి లోబడి పలు కేంద్రాల్లో సాయంత్రం 7 గంటలు దాటిన తర్వాత కూడా ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఆళ్లపల్లి మండలంలో 8,681 మంది ఓటర్లకు గాను 7,776 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అశ్వాపురం మండలంలో 32,110 మందికి గాను 26,796 మంది, బూర్గంపాడు మండలంలో 48,645 మందికి గాను 37,826 మంది, గుండాల మండలంలో 12,656 మందికి గాను 11,254 మంది, కరకగూడెం 12,552 మందికి గాను 11,067 మంది, మణుగూరు మండలంలో 57,498మందికి గాను 41,829 మంది, పినపాక మండలంలో 26,260 మందికి గాను 22,431 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా 244 పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘనటలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు నడుమ ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించారు. ఈనెల 3న ఎన్నికల లెక్కింపును పాల్వంచ అనుబోస్ కాలేజీలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# బీటీపీఎస్ ఉద్యోగులకు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 1 ః**
ఇటీవల శ్రీశైలం ఎడమగుట్టలో జరిగిన టీఎస్‌జెన్కో ఇంటర్ ప్రాజెక్టు ఉమెన్ గెమ్స్ కల్చరల్ ఈవెంట్‌లో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) మహిళ ఉద్యోగ క్రీడాకారులు పలు రకాల పోటీల్లో ప్రతిభను కనబర్చి బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా సీఈ బి. బిచ్చన్న ప్రత్యేకంగా వారిని శుక్రవారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జానపద గీతాలలో ప్రథమ స్థానం, విచిత్ర వేషధారణలో ప్రధమస్థానం, ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌తో పలు పోటీల్లో కన్సోలేషన్ బహుమతులు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్తి నర్సింహారావు, భీమ్యా, సత్యనారాయణ మూర్తి, హుస్సెన్, శ్రీనివాసరావు, అంబూ, ధనలక్ష్మీ, రమాదేవి, సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం



## - డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ... గురువారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నట్లు ఎగ్జిట్ పోల్స్ చేప్తున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హవా నడుస్తుందని అన్నారు. పీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పినట్లు ఉభయ జిల్లాల్లో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించనున్నారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయం సాధించడం ఖాయమని, పాల్వంచ పట్టణ, మండలాల్లో కాంగ్రెస్ మిత్రపక్షాల ప్రభంజనం సాగిందని, పోలింగ్ స్టేషన్ల వదనద ఎవరినీ పలకరించినా ఓటర్లు జై కాంగ్రెస్, జైజై కాంగ్రెస్ అన్నారు. కూనంనేని విజయానికి నియోజకవర్గంలో ప్రచారానికి వచ్చిన పీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్, మాజీ ఎంపీ పొంగులేటి, భట్టి విక్రమార్క, తుమ్మల, రేణుకా చౌదరిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జాలె జానకీరెడ్డి, ఎర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, బద్ది కిషోర్, బాలినేని నాగేశ్వరరావు, నందా నాయక్, భట్టు మురళి, కట్టా సోమయ్య, మధు పాల్గొన్నారు.

# నాసా కిట్స్ పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 1 ః**



మణుగూరు మండలం గుట్ట మల్లారంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఊహించని రీతిలో విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్టులు రూపొందిస్తున్నారని ప్రధానోపాధ్యాయలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య డీన్ నరేష్, ఇంచార్జి భాస్కర్‌రెడ్డి, నాసా ఇంచార్జి సింధు శ్రీదేవి, దామోదర్, అభిరామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఐదు స్థానాలు గెలుచుకుంటాం: సాబీర్‌పాషా

**కొత్తగూడెం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐదుకు ఐదు స్థానాలు గెలుచుకుంటామని, మానవత్వం గెలుస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తెలిపారు. శేషగిరిభవన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ... జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీపీఐ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. జిల్లాలోని



భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లెందు, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కోసం సీపీఐ శ్రేణులు కృషి చేశారన్నారు. జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం ఖాయమని, 30వ తేదీన జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐం, టీజేఎస్, టీడీపీ, ప్రజాపంథాలు బలపర్చిన అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలిచి చరిత్ర సృష్టిస్తారని అన్నారు. తమకు ఓట్లు వేసిన ప్రతీ ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎయిడ్స్ నివారణపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్1 ః**




మణుగూరు పట్టణంలోని శ్రీవిద్య, కృష్ణవేణి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎయిడ్స్ వరల్డ్ డే సందర్భంగా మణుగూరు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు లీగల్ ఆవేర్‌నెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆవేర్‌నెస్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బద్దం శ్రీనివాసరెడ్డి, సర్వేశ్వర్‌రావు, ప్రవళిక రాణి, వాసవీ తదితరులు పాల్గొన్నారు.

# రేపే కౌంటింగ్



**ఖమ్మం,డిసెంబర్ 1, ప్రభాతవార్త ః**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రేపు వెల్లడి కానున్నాయి. ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తు నడుమ ఓటింగ్ యంత్రాలను కౌంటింగ్ కేంద్రంలో భద్రపరిచారు. గురువారం ఎన్నికలు జరగగా వీటికి సంబంధించిన పోలింగ్ రాత్రి పొద్దు పోయే వరకు కొన్ని సెంటర్లలో కొనసాగింది. ఖచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడంలో తీవ్ర జాప్యం కావడం, అర్ధరాత్రి వరకు కచ్చితంగా సమాచారం లేకపోవడం వల్ల శుక్రవారం పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించగా, జిల్లాలోని ఐదు నియోజకవర్గాల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 12,16,796 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంది. కాగా వీరిలో మొత్తం ఓటు హక్కు వినియోగించుకున్న వారు 10,200,87 ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 83.83 శాతంగా ఓటింగ్ నమోదయింది. నియోజకవర్గ పరిధిలోని స్ట్రాంగ్ రూములు నుంచి యంత్రాలను పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ, ఏజెంట్లు, అభ్యర్థులు, జిల్లా అధికారులు సమక్షంలో ఈవీఎంలను ఖమ్మం రూరల్ మండల పొన్నెకల్లు సమీపంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రానికి యంత్రాలను తరలించారు. పటిష్టమైన పోలీస్ భద్రత వలయంలో, సీసీ కెమెరాలు పర్యవేక్షణలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనల మేరకు మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. రేపు ఉదయం తొలత బ్యాలెట్ పత్రాలను లెక్కిస్తారు. గంట వ్యవధి అనంతరం ఓటింగ్ మిషన్ లో నిక్షిప్తమై ఉన్న ఓట్లను లెక్కించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లును జిల్లా ఉన్నత అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పర్యవేక్షణలో జిల్లాలోని ఐదు శసనసభ నియోజకవర్గాల పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ గురువారం ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, పారదర్శకంగా ఎలాక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేయనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి, ఇవిఎంల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా నిమోజకవర్గాల నుండి ఓట్ల లెక్కింపు ఈవీఎంలు తరలించాగా, జాగ్రత్తగా వాటిని సరిచూసుకుని స్ట్రాంగ్ రూంలలోకి ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా క్రమపద్ధతిలో అమర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేసినట్లు ఆయన అన్నారు. ఎలాంటి గందరగోళం, లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామన్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగా రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీసీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి సోమవారం ఉదయం 6.00 గంటల వరకు 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులెవరూ వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎన్నికల అధికారి,సీపీలు అన్ని ఏర్పాట్లను క్షుణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక్కో నియోజకవర్గానికి సంబంధించి 14 లెక్కింపు టేబుళ్లు ఏర్పాటు చేయనున్నట్లు, ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్లు టీమ్ గా ఉంటారని, అదనంగా 20 శాతం సిబ్బందిని స్టాండ్ బైగా సిద్ధంగా ఉంచుతామని అన్నారు. ఒక్కో నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ఒక టీమ్ తో పాటు, ఏఆర్ఓలు, సర్వీస్ ఓట్ల లెక్కింపుకు ఒక టీమ్ తో పాటు ఒక ఏఆర్ఓ, రిటర్నింగ్ అధికారి వద్ద ఒక టీమ్ ఉంటుందని ఆయన తెలిపారు. కౌంటింగ్ ఉదయం 8.00 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, రిటర్నింగ్ అధికారులు, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆర్ అండ్ బి ఇఇ శ్యామప్రసాద్, ఎసిపిలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

**ఖమ్మం**
**2014,2018, 2023 పోలింగ్ శాతం**

| నియోజకవర్గం | 2014 | 2018 | 2023 |
|---|---|---|---|
| ఖమ్మం | 70.57 % | 73.98 % | 71.53 % |
| పాలేరు | 90.35 % | 90.99% | 90.28% |
| వైరా | 88.09 % | 88.83% | 86.66% |
| సత్తుపల్లి | 85.84% | 88.65% | 85.27% |
| మధిర | 89.89 % | 91.65% | 87.83% |
| భద్రాచలం | 78.61 % | 80.03% | 78.70% |
| కొత్తగూడెం | 73.33 % | 81.19 % | 76.50% |
| ఇల్లందు | 79.85% | 82.09% | 79.30% |
| పినపాక | 78.59% | 81.88 % | 79.80% |
| అశ్వారావుపేట | 86.20 % | 87.85% | 80.13% |

ఉదయం 8 గంటల నుంచి
కౌంటింగ్ ప్రారంభం
జిల్లాలో 83.83 శాతం
పోలింగ్ నమోదు
జిల్లాలో మొత్తం ఓటర్లు 12,16,796
మంది
ఓటు హక్కు వినియోగించుకున్న
వారు 10,200,87
ఓటింగ్ కేంద్రం వద్ద
కట్టుదిట్టమైన భద్రత
జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్
కమీషనర్ పర్యవేక్షణ







## పర్ణశాలలో వైభవంగా స్వామి వారి కళ్యాణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి మాసకళ్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం రోజున మాస కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా కళ్యాణోత్సవంలో భాగంగా క్రతువు, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవేతధారణ, యువత్రధారణ, స్వామి వారి, అమ్మవారి ప్రవరలు, మహాసంకల్పం, మంగళాష్టకాలు, మధుపరకములు, జిలకర్ర బెల్లం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి మాసకళ్యాణాన్ని తిలకించారు. జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అనే నినాదాలతో దేవస్థాన ఆవరణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్జ్ ప్రసాద్, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ విధినిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ అండ్ టెక్నీషియన్స్ తమ విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని యూనియన్ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని దుమ్ముగూడెం మండల తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రీషియన్ టెక్నీషియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు పిలుపునిచ్చారు. ఆ సంఘం సమావేశం ములకపాడు గ్రామంలో ప్రభాకర్ ఎలక్ట్రీషియన్ షాపు వద్ద శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రాయపూడి సూరిబాబు మాట్లాడుతూ .. కార్మికులందరూ లేబర్ కార్డ్ కలిగి ఉండాలని అందరూ కలిసి కట్టుగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని, ప్రతి నెల యూనియన్ సభ్యత్వ రుసుమును చెల్లించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి ముక్కెర రాంబాబు, నెట్టా అబ్బులు, ముక్కెర పృథ్వీ, పూనెం ప్రభాకర్, వందవాసు ప్రవీణ్, గోపి రామకృష్ణ, ఆకుల సతీష్, కరుణాకర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ ఇన్ గేట్ వద్ద ఉన్న శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి కార్తీకమాస శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. శుక్రవారం కార్తీకమాసము అయినందున అమ్మవారికి అభిషేకలు, గోత్ర నామాలతో అర్చనలు జరిగాయి. అనంతరం కుంకుమపూజలు జరిగాయి. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా అమ్మవారి దీక్షధారులు పడిపూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథ్ శర్మ పాల్గొని భక్తులకి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ములకపాడు గ్రామంలో నిర్వహించిన ఈ ర్యాలీని ఉద్దేశించి డా.పుల్లారెడ్డి మాట్లాడుతూ .. అసమానతలను అంతం చేద్దాం, ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలిద్దాం, లెట్ కమ్యూనిటీ లీడ్ అనే నినాదంతో ముందుకు సాగుతూ హెచ్.ఐ.వీ రోగిని ఆదరిద్దాం, హెచ్ఐవీను తరిమికొడతాం, సురక్షిత శృంగారం .. జీవితం బంగారం తదితర స్లోగాన్స్ ఇచ్చారు. ఈ ర్యాలీలో పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గంలో పోలింగ్ 80.13 శాతం నమోదు

## -పినపాక రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 1:*

పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో 80.13 శాతం పోలింగ్ నమోదైనట్లు పినపాక రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ శుక్రవారం తెలిపారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా 1,98,402 మంది ఓటర్లు ఉండగా 1,58,979 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 78530 మంది పురుషులు, 80446 మహిళలు, ఇద్దరు ఇతరులు మొత్తం 1,58,979 మంది ఓటు హక్కును వినియోగించుకోగా పోలింగ్ 80.13 శాతం నమోదైంది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటింగ్ తుది సమయాన్ని సాయంత్రం 4 గంటలకు కుదించడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభ సమయానికి ముందే పలు కేంద్రాల వద్ద ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం 4 గంటల వరకే ఓటు హక్కును వినియోగించుకునేలా ఏజెన్సీ ప్రాంతాల్లోని ఓటర్లకు ఎలక్షన్ కమీషన్ గడువు విధించగా పలు పోలింగ్ కేంద్రాల్లో గడువు ముగిసే సమయానికి కూడా ఓటర్లు పెద్ద ఎత్తున క్యూలైన్‌లో బారులు తీరి ఉండడంతో పోలింగ్ కేంద్రంలోకి తుదిగడువు ముగిసే సమయానికి చెరుకున్న ప్రతి ఒక్క ఓటరుకు ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పించాలన్న ఎన్నికల నియమావళికి లోబడి పలు కేంద్రాల్లో సాయంత్రం 7 గంటలు దాటిన తర్వాత కూడా ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఆళ్లపల్లి మండలంలో 8,681 మంది ఓటర్లకు గాను 7,776 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అశ్వాపురం మండలంలో 32,110 మందికి గాను 26,796 మంది, బూర్గంపాడు మండలంలో 48,645 మందికి గాను 37,826 మంది, గుండాల మండలంలో 12,656 మందికి గాను 11,254 మంది, కరకగూడెం 12,552 మందికి గాను 11,067 మంది, మణుగూరు మండలంలో 57,498మందికి గాను 41,829 మంది, పినపాక మండలంలో 26,260 మందికి గాను 22,431 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా 244 పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘనటలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు నడుమ ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించారు. ఈనెల 3న ఎన్నికల లెక్కింపును పాల్వంచ అనుబోస్ కాలేజీలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఎయిడ్స్‌పై అవహన ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 1 :*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓటింగ్ సరళిపై బీఆర్ఎస్ నేతలతో సమీక్ష

## బీఆర్ఎస్ నేతలకు మనోధైర్యానిచ్చిన సండ్ర



*సత్తుపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో గురువారం జరిగిన పోలింగ్ సరళిపై తాజా ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గంలోని

ఐదు మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు, నాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఖమ్మంలో ఆదివారం జరగనున్న ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ముందుగానే గ్రామాలలో గ్రామాలలో వ్యతిరేకంగా గ్లోబల్ ప్రచారాలు రావడంతో సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తలతో ఓటింగ్ సరళిపై సమీక్షించి ప్రచారాలకు భయపడాల్సిన పని లేదని ధైర్యంగా ఉండాలని, మన గెలుపు ఖాయమని కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించారు. తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు,సత్తుపల్లి, మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తలకు సండ్ర మండలాల వారిగా గురువారం జరిగిన పోలింగ్‌ను బూత్‌ల వారిగా ఓట్లు ప్రత్యర్థులకు ఎన్ని, మనకు ఎన్ని తదితర వివరాలను ఆయా కార్యకర్తల ద్వారా ఆరా తీశారు. ప్రతి మండలానికి వేరు వేరుగా, దాదాపు రెండు మూడు గంటలు పోలింగ్ సరళి విధానం పై కార్యకర్తలతో క్షుణ్ణంగా పరిశీలన చేసి వారు చె ప్పిన ఓటింగ్ సరళి విధానం, అన్ని మండలాల వారిగా సమీక్షించిన తరువాత మెజార్టీతో ఓట్లతో గెలిచి తీరుతామని వారి లెక్కల విధానాన్ని బట్టి ఒక అంచనాకు వచ్చామని మనం గెలవడమే కాకుండా, రాష్ట్రంలో కూడా మనం అధికారంలోకి వస్తామని అంతా ధైర్యంగా ఉండాలని కార్యకర్తలకు, నాయకులకు సండ్ర బరోసాఇచ్చారు. ఈ సమీక్షలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి ఎంపిపి, జెడ్పిటిసీ, దొడ్డా హైమావతి శంకర్‌రావు, కె.రామారావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, పెనుబల్లి జెడ్పిటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు పార్టీ ప్రెసిడెంట్ పాలెపు రామారావు, జెడ్పిటికి కట్టా అజయ్ కుమార్ తల్లాడ మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బీటీపీఎస్ ఉద్యోగులకు అభినందనలు



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 1 :*

ఇటీవల శ్రీశైలం ఎడమగుట్టలో జరిగిన టీఎస్‌జెన్కో ఇంటర్ ప్రాజెక్టు ఉమెన్ గెమ్స్ కల్చరల్ ఈవెంట్‌లో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) మహిళ ఉద్యోగ క్రీడాకారులు పలు రకాల పోటీల్లో ప్రతిభను కనబర్చి బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా సీఈ బి. బిచ్చన్న ప్రత్యేకంగా వారిని శుక్రవారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జానపద గీతాలలో ప్రథమ స్థానం, విచిత్ర వేషధారణలో ప్రథమస్థానం, ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్టతో పలు పోటీల్లో కన్సోలేషన్ బహుమతులు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తి నర్సింహారావు, భీమ్యా, సత్యనారాయణ మూర్తి, హుస్సేన్, శ్రీనివాసరావు, అంబూ, ధనలక్ష్మి, రమాదేవి, సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణపై అవగాహన



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్1 :*

మణుగూరు పట్టణంలోని శ్రీవిద్య, కృష్ణవేణి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎయిడ్స్ వరల్డ్ డే సందర్భంగా మణుగూరు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు లీగల్ ఆవేర్‌నెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆవేర్‌నెస్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బద్దం శ్రీనివాసరెడ్డి, సర్వేశ్వర్‌రావు, ప్రవళిక రాణి, వాసవీ తదితరులు పాల్గొన్నారు.

## నాసా కిట్స్ పంపిణీ



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 1 :*

మణుగూరు మండలం గుట్ట మల్లారంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఊహించని రీతిలో విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్టులు రూపొందిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య డీన్ నరేష్, ఇంచార్జి భాస్కర్‌రెడ్డి, నాసా ఇంచార్జి సిందు శ్రీదేవి, దామోదర్, అభిరామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ అలుగునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్ 12వ తరగతి చదువుతున్న విద్యార్థి నిజాం అస్మిత అండర్ 19 బాలికల విభాగంలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైయ్యింది. ఇటీవల నవంబర్ 26న వరంగల్ జిల్లా తొర్రూరులో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలలో నిజాం అస్మిత అత్యధిక ప్రతిభ కనబరచి కాంస్య పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీలలో డిసెంబర్ 7 నుంచి 10 వరకు గుజరాత్ రాష్ట్రంలోని నందియాడ్‌లో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన నిజాం అస్మితను పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు, డైరెక్టర్స్ వి.యు.ఎం.ప్రసాద్, అనుకర్ రావు, రష్మిత, ప్రసూన, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# మా కుటుంబమే ప్రజాసేవకు అంకితం

**-సామాన్యులకు భరోసాగా కాంగ్రెస్‌పార్టీ**

**-మీ ఆస్తులకు పూర్తి బాధ్యత నాది**

**-నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్**



*మహబూబాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకర్గంలో బిఆర్ఎస్ హయాంలో సామాన్యులకు భద్రత కరువైందని వారికి భరోసాగా కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అయ్యప్పరెడ్డిల కృషి, పట్టుదల వల్లే నాకు టికెట్ వచ్చిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా కుటుంబం ఎల్లప్పుడు ప్రజాసేవకే అంకితమని అన్నారు. టికెట్ వచ్చిన తర్వాత మానుకోటకు వచ్చే సమయంలో ప్రజలందరు స్వచ్ఛందంగా స్వాగతం పలుకడాన్ని చూసినప్పుడుఆరోజే నా గెలుపు ఖాయమైందని అన్నారు. జిల్లాలో స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలతో సామాన్యుల ఆస్తులకు రక్షణ కరువైందని, వ్యాపారస్థుల ఇంటి వద్దకు వెళ్లి వారిని భయభ్రాంతులకు గురిచేయడంతో ఎన్నికల సమయంలో వారు తమ ఇండ్లకు తాళాలు వేసి వెళ్లిపోవడం జరిగిందని ఆరోపించారు. వ్యాపారస్థుల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడొద్దని నిచ్చింతగా తమ వ్యాపారాలను కొనసాగించుకోవాలని సూచించారు. సతీమణి ఉమామురళినాయక్ గతంలో మున్సిపల్ చైర్మన్‌గా విధులు నిర్వహించినప్పుడు మచ్చలేని నాయకురాలిగా నిలిచిందని అన్నారు. అదేవిధంగా మా కుటుంబపై రాజకీయంలో ఇంతవరకు ఎలాంటి అవినీతి ఆరోపణలు రాలేదని అందుకే ప్రజలు మమ్ములను ఆదరించారని అన్నారు. వారి నమ్మకాన్ని నేను వమ్ముచేయకుండా సాయశక్తులా పనిచేస్తానని హామి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే తూచా తప్పకుండా అమలుచేస్తామని అన్నారు. కార్యకర్తలు ఎవరికి వారు తామే నిలబడినట్టుగా అనుకొని ఎన్నికల్లో పనిచేశారని ఈ సందర్భంగా వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటమి భయంతోనే ఎన్నో అరాచకాలు సృష్టించాలని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయం పాటించడం వల్లనే ఎన్నికలు సజావుగా జరిగాయని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు విజయ్‌సారధి, అజయ్‌సారధి, కాంగ్రెస్ నాయకులు ఉమామురళినాయక్, ప్రకాష్‌రెడ్డి, ఉదయ్‌చందర్, పోతురాజు, శ్రీను, ఎడ్ల రమేష్, నిమ్మల శ్రీనివాస్, ముస్తాఫా, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు బోడ రమేష్, టిజెఎసి నాయకులు డోలి సత్యనారాయణ, వైఎస్సార్‌సిపి నాయకులు రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బారులు తీరిన మందుబాబులు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్1,ప్రభాతవార్త*

గత వైన్స్‌టెండర్లు ముగియడం, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి రావడంతో ఎన్నికల నేపథ్యంలో వైన్స్‌లు మూతపడ్డాయి. అయితే ఇటీవల జరిగిన వైన్స్‌టెండర్‌లో కొత్తగా వైన్‌షాపులు దక్కించుకున్న యాజమానులు శుక్రవారం షాప్‌లను ఓపెన్ చేయడంతో మందుబాబులు ఒక్కసారిగా ఎగబడ్డారు. మున్సిపాలిటి పరిధిలోని స్థానిక గాంధీపార్కు ఎదురుగా గోదావరి వైన్స్ వద్ద మందుబాబులు బారులు తీరారు. దీంతో రోడ్ రద్దీగా మారడంతోట్రాఫిక్ అంతరాయం కలిగి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.




# ఇల్లెందులో కాంగ్రెస్ హ్యాట్రిక్ ఖాయం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మూడో సారి విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియోల్, ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, తెదేపా నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ముద్రగడ వంశీ, సిపిఐ నాయకులు దేవరకొండ శంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం ఉందని ఇప్పటి వరకు కాంగ్రెస్ సుపరిపాలనలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకంతోనే 2014, 2018 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని మూడోసారి సైతం గెలిపించబోతు న్నారన్నారు. ఇల్లెందులో కోరం కనకయ్య గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కృషి చేశారని ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలను తెలియజేశారు. నియోజవర్గంలో కోరం కనకయ్య గెలుపుతో నరకాసుర పాలన అంతంకానుందని అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడి కోసం ప్రజలు ఇన్ని రోజులు వేచి చూశారన్నారు. ఉమ్మడి జిల్లాలో భట్టివిక్రమార్క, పొదెం వీరయ్యలను చూసి పార్టీ క్యాడర్ ధైర్యంతో ముందుకు సాగిందని దానికి ఫలితమే నేడు కాంగ్రెస్ గెలుపుకు పునాది అయ్యిందని అన్నారు. కేవలం నియోజకవర్గంలోనే కాకుండా నియంత పాలనను అంతమొందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పును కోరుతూ కాంగ్రెస్‌కు పట్టం కట్టనున్నారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేన న్నారు. మొత్తం 10 సీట్లకు 10 కాంగ్రెస్ గెలవబోతుందని స్పష్టం చేశారు. కోరం గెలుపుతో నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎన్నికల రోజు కనీసం పోలింగ్ బూతుల వద్ద భారాసకు ప్రచారం చేసేవారే కరువయ్యారని ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా ఇల్లెందులో మూడోసారి కాంగ్రెస్ విజయభేరి మోగించనుందని అందుకు ప్రజలకు కృతజ్ఞతలను తెలిజయేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ వార రవి, నాయకులు జాఫర్, జెట్టి కిషోర్, సుదర్శన్ కోరి, పింగళి నరేశ్, భోళ్ల సూర్యం, ఇబ్రహీమ్, శ్రీను, అక్తర్, ఈశ్వర్‌గౌడ్, మహబూబ్, డేవిడ్, సిపిఐ నాయకులు బందం నాగయ్య పాల్గొన్నారు.



## ఎయిడ్స్ అవగాహన సదస్సు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్ ఆధ్వర్యంలో వెలిచాల గ్రామంలోని ప్రశాంతి బాల బాలికల కేర్ గృహంను సందర్శించి ఎయిడ్స్ వ్యాధికి గురైన బాలబాలికలకు భారత రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల గురించి, పిల్లలు బాల్యం నుంచే మంచి నడవడికను అలవర్చుకోవాలని, చక్కగా చదువుకొని క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని, ఈ సందర్భంగా వసతి గృహంలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.

# ఇల్లెందు వార్త



## ఉర్సు ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్1, ప్రబాతవార్త:*

పట్టణంలోని సత్యనారయణపురం గ్రామంలోని హజరత్ నాగుల్ మీరా దర్గా చిల్లాలో 21వ ఉత్సవాలకు సంబంధించిన ఉర్సువాలకు సంబందించినవాల్‌పోస్టర్స్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ నెల డిసెంబర్ 11వ తేదిన నంబర్‌టూబస్తీ లోని దర్గా నుంచి సాయంత్రం 5గంటలకు చాదార్ కార్యక్రమం కలదు, 12తేదిన సందల్ కార్యాక్రమం కలదు, సందల్ రోజున ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. గుర్రపుబగ్గిలు, ఫకీర్ల, ఆయ్యప్పస్వాముల నృత్యాలతో పట్టణ పురవీధుల నుంచి సత్యనారయణపురం దర్గాకు చేరుకుంటుందన్నారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఓటర్లను డబ్బుతో కొనాలనుకున్న పార్టీలకు తగిన గుణపాఠం తప్పదు



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్2, ప్రబాతవార్త:*

ఈ ఎన్నికల్లో ఏలాగైన గెలిచేందుకు డబ్బులు చల్లి ఓట్లు కోనుగోలు చేయాలనుకున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాటం తప్పదని ఎన్డీనాయకులు ఆవూను మధు, సాధినేని వెంకటేశ్వర్లులు విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ, ఓటర్లుకు డబ్బులు ఇస్తామని మభ్యపెట్టి చివరి వరకు ఇంటి వద్ద ఉంచి డబ్బులు ఇవ్వలేదని ఓటర్లు ఏకంగ క్యాంపు కార్యాలయం ముందుధర్నా చేయటం చూస్తుంటే ఎన్నికలను ఏ స్థాయికి దిగజార్చారో ఆర్థమైంతుందన్నారు. గతంలో వ్యక్తిన బట్టి, వారి పనితీరు. అభ్యర్థి పార్టీని బట్టి ఏలాంటిప్రలోభాలకు గురికాకుండా ఓట్లు వేసేవారన్నారు. ఆలాంటి పరిస్థితి నుంచి డబ్బు రాజకీయాలుగా మార్చి వేశారన్నారు. ఇలాంటి రాజకీయాలకు చరమగీతంపాడాల్సి అవసరం ఉందన్నారు. ఇదిఇలా ఉండగా ప్రజా సమస్యల పోరాటం కోసం ఏప్పటికి ప్రజా ఉధ్యమాలు చేస్తామన్నారు. ఇదిఇలా ఉండగ ఏ పార్టీఅధికారంలోకి వచ్చిన తప్పని సరిగా కొమరారం, బోడు గ్రామాలను ప్రత్యేక మండలాలుగా ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో పోరాటం తప్పదన్నారు. ఈసమావేశంలో నాయకులు, సర్పంచ్, ఎన్డీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ, సర్పంచ్ సంతు, తుపాకుల నాగేశ్వరరావు, జే సీతారామాయ్య, రాంసింగ్, రాసుద్ధీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందులోని 11కేవి ఫీడర్‌లో మరమ్మత్తులు నిర్వహించనున్నందున శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్తు అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7గంటల మధ్యాహ్నాం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని వడ్డె బజారు, ఇందిరానగర్, సంజయ్‌నగర్, గవర్నమెంట్ హాస్పిటల్, నెం2బస్తీ, సీతారామటాకీస్ వెనుక, కాళిమెయిల్ బస్తీ, పోలీస్ స్టేషన్, శివాలయం, ఆంబజార్ ఏరియాలలో విద్యుత్తుకు అంతరాయం కానుందని ప్రజలు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## "ఎయిడ్స్" పై అవగాహనా కార్యక్రమం

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 01, ప్రభాతవార్త**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి ప్రియాంక, తన్మయిల ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య కేంద్రంలోని రోగులకు అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధని, ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని, ఎక్కువ మందితో లైంగిక చర్యలకు పాల్పడటం, రక్త మార్పిడి, కలుషిత సిరంజీల వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని అవగాహనా లోపంలో ఎక్కువ మంది ఈ వ్యాధి బారీన పడుతున్నారన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, వ్యాధిని తరిమి కొట్టేందుకు కృషి చేయాలని" కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పోలమ్మ, నాగేశ్వరరావు, ఇస్తేరురాణి, కృష్ణయ్య



తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు నియోజకవర్గంలో 80.54శాతం పోలింగ్

### -2018 ఎన్నికలతో పోలిస్తే 3శాతం తగ్గిన పోలింగ్

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు నియోజకవర్గంలో మొత్తం 80.54శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇల్లెందు నియోకవర్గంలోని బయ్యారం, గార్ల, కామేపల్లి, టేకులపల్లి, ఇల్లెందు మండలాలలో టేకులపల్లి మండలంలో అత్యధికంగా 86.76శాతం కాగా అత్యల్పంగా ఇల్లెందులో 75.51శాతం పోలింగ్ నమోదైంది. 2018 ఎన్నికలతో పోలిస్తే ఈ సారి 3శాతం పోలింగ్ తగ్గిందని చెప్పొచ్చు. నియోజకవర్గంలో మొత్తం 219569 మంది ఓటర్లు ఉండగా 176840 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.




నియోజకవర్గంలో బయ్యారంలో 80.38, గార్లలో 81.62, కామేపల్లిలో 85.96, టేకులపల్లిలో 86.08, ఇల్లెందులో 75.01శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 219569 మంది ఓటర్లలో పురుషులు 107909 ఉండగా 87421 మంది, స్త్రీలు మొత్తం 111658 ఉండగా 89418, ఇతరులు ఇద్దరు ఉండగా ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్‌లో జిల్లాలో అశ్వారావుపేట 86.88శాతంలో మొదటి స్థానంలో నిలవగా 80.54శాతంతో ఇల్లెందు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఏది ఏమైనా ఈ దఫా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఎన్నికల అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

### -నర్సంపేటలో జెండా ఎగురవేసేది ఎవరో

**నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

ఎంతో ప్రతిష్టాత్మకంగా ముగిసిన శాసన సభ ఎన్నికల్లో నర్సంపేట అభ్యర్థులు ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి నర్సంపేట గడ్డపై ఏ పార్టీ జెండా ఎగురుతుందో మరో కొన్ని గంటల్లో తేలనుంది. ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోటగా నిలిచిన నర్సంపేట నియోజకవర్గంలో కమ్యూనిస్టు యోదుడు స్వర్గీయ మద్దికాయల ఓంకార్ వరుసగా ఐదు సార్లు గెలుపొంది అసెంబ్లీ టైగర్‌గా పెరుగడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాడు ఓటును అమ్ముకునే సంస్కృతి ఉండేది కాదు భూర్జువ పార్టీల ఆదిపత్య ఎప్పుడైతే నియోజకవర్గంలో పాగా వేసాయో అప్పటి నుండి ఓటుకు నోటు ప్రక్రియ కొనసాగుతుంది. 1972 నుంచి 94 వరకు ఓంకార్‌ను ప్రజలు గెలిపించుకున్నారు. 1994లో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేసిన రేవూరి ప్రకాష్‌రెడ్డి అప్పుడు ఓటుకు రూపాయలు 50 ఇచ్చాడనే ఆరోపణలు ఉన్నాయి. ఆ తదుపరి, 1999, 2004, 2009, 2014, 2018 వరకు ఓటు వేయించుకోవాలంటే అభ్యర్థులకు భారంగా మారి మద్యం, డబ్బులు రోజు రోజుకు ఏరులై పారుతూనే ఉన్నాయి. తాజాగా జరిగిన ఎన్నికల్లో డబ్బుల ప్రభావం విపరీతంగా పెరిగిపోయింది. ఒక్కో ఓటుకు రూపాయలు 500 నుంచి 1500వరకు ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడింది. రోజు రోజుకు అభ్యర్థులకు ఆర్థిక భారం పెరుగుతుందే తప్పా తగ్గడం లేదు. ఓటరు మాత్రం డబ్బులకు లాలూచి పడి తన ఓటును అమ్ముకుంటూనే ఉన్నారు. గెలుపొందిన అభ్యర్థులు ఎంత నీతి మంతులు అయినా



నియోజకవర్గ అభివృద్ధికి ఎంత పాటుపడిన కోట్ల విలువ చేసే పనులు చేసినా ఓటును కొనుక్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. హోరాహోరి ప్రచార కార్యక్రమాలకు చేస్తున్న ఖర్చు ఎంతో భారంగా మారుతున్నప్పటికి ఓటు కోసం, డబ్బులు ఇవ్వక తప్పడం లేదు. దీంతో అభ్యర్థులకు కోట్ల కొలది డబ్బులు ఖర్చు అవుతున్నాయి. అయినప్పటికి పార్టీల ఆధిపత్యాన్ని నిలుపుకోవడం కోసం ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీ పడుతూనే ఉన్నారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బహుజన సమాజ్ పార్టీ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీతో పాటు మరికొంత మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీలో నిలిచారు. ప్రధానంగా నర్సంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యనే పోటీ నెలకొంది. నియోజకవర్గంలో రెండులక్షల 32వేల ఓట్లు ఉండగా గురువారం జరిగిన పోలింగ్‌లో 87.88 శాతం పోలింగ్ నమోదైంది. ఈ లెక్కన మొత్తం 2,04011 ఓట్లు పోలయ్యాయి. అయితే ఓట్లన్ని ఈవిఎంలలో భద్రంగా ఉన్నాయి. రేపు లెక్కింపు ఉండనుండగా అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లో ఓ పార్టీ అభ్యర్థి ఓటుకు ఐదు వందలు ఇచ్చాడనే వాధనలు ఉండగా మరో అభ్యర్థి ఓటుకు రూ.1500 పంచాడనే చర్చ జోరుగా కొనసాగుతుంది. ప్రస్తుతం జరిగిన ఎన్నికలకు ముందు కొద్ది రోజుల నుంచి రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని, మార్పు కోరుకునే వారంతా కాంగ్రెస్ పార్టీనే గెలిపిస్తారనే విస్తృత ప్రచారం జోరుగా కొనసాగింది. ఈ క్రమంలో నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దొంతి మాధవరెడ్డి బరిలో నిలువగా బిఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ది సుదర్శన్‌రెడ్డి భరిలో నిలిచారు. 2014 ఎన్నికలలో మాధవరెడ్డి స్వాతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందిన తిరిగి కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. 2018 ఎన్నికల్లో వీరిద్దరి మధ్యనే ప్రధాన పోటీ ఉండగా బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటిచేసి పెద్ది సుదర్శన్‌రెడ్డి 16500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రస్తుతం వీరిద్దరి మధ్య హోరాహోరి పోటి నెలకొనడంతో ఎవరి ప్రయత్నాలు వారు చేశారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిట్ పోల్ సర్వేలు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందనే ప్రచారం కొనసాగుతున్న నేపథ్యంలో నర్సంపేటలో డబ్బు గెలుస్తుందా. మార్పుకు ప్రజలు పట్టం కడుతారా అనే చర్చ విస్తృతంగా కొనసాగుతుంది.




## అశ్వారావుపేటలో 86.88శాతం పోలింగ్

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 86.88శాతం పోలింగ్ నమోదు కాబడినట్లు ఎన్నికల అధికా రులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో మొత్తం 1,55,961 మంది ఓటర్లు ఉండగా ఎన్నికల అధికారులు ఐదు మండలాల్లో 184 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికలను నిర్వహించడం జరిగింది. మొత్తం ఓటర్లలో 135501 మంది ఓటు హక్కు వినియోగించుకోగా అందులో పురుషులు 66602, స్త్రీలు 68895, ఇతరులు నలుగురు ఉన్నారు. దీంతో86.88శాతం పోలింగ్ నమోదు కాబడింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల వారీగా చూస్తే ములకలపల్లి మండలంలో అత్యధికంగా 89.82శాతం పోలింగ్ నమదు కాగా అశ్వారావుపేట మండలంలో 83.69శాతం నమోదు కాబడింది.

### ఇక మండలాల వారీగా చూస్తే

| మండలం | మొత్తం ఓటర్లు | నమోదు కాబడిన ఓట్లు | శాతం |
| --- | --- | --- | --- |
| అశ్వారావుపేట | 45765 | 38300 | 83.69 |
| దమ్మపేట | 43427 | 38163 | 87.88 |
| అన్నపురెడ్డిపల్లి | 16555 | 14298 | 86.37 |
| చంద్రుగొండ | 23147 | 20429 | 88.26 |
| ముల్కలపల్లి | 27067 | 24311 | 89.82 |

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**దమ్మపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

అగ్నిప్రమాదానికి గురై ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మండల పరిదిలోని పూసుకుంట గ్రామానికి చెందిన పేద గిరిజన కుటుంబానికి చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మంటలు చెలరేగాయి. దీంతో గృహోపకరణాలు కాలిబూడిదయ్యాయి. ఈ నేపథ్యంలో అంకంపాలెం ఎంపిటిసి సోడెం మహాలక్ష్మి గంగరాజు గిరిజన కుటుంబాన్ని సందర్శించి నిత్యావసర సరుకులు, నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాజిరెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**దమ్మపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పట్వారిగూడెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం




ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పిహెచ్‌సి సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ జరిపారు. ఈ క్రమంలో వైద్యాధికారి దివాకర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధని కావున ప్రతీ ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ కోటేశ్వరి, సూపర్‌వైజర్‌లు సత్యనారాయ, రత్తమ్మ, బషీరుద్దీన్, ఫార్మాసిస్టు మనజ్ఞ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చు

## ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష వదిలి ప్రేమ చూపుదాం: న్యాయ సేవాధికార సంస్థ






__కొణిజర్ల,డిసెంబర్01,ప్రభాతవార్త:__ పపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలో స్థానిక తనికెళ్ల గ్రామంలో ఆంధ్రాబ్యాంక ఎదురు కాంప్లెక్స్ నందు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ కోయిన్ని శంకర్‌రావు మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది రక్తమార్పిడి వలన కాని ఇంజక్షన్ ద్వారా గాని అక్రమ సంబంధాల వలన కాని వచ్చే అవకాశం ఉందని, ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కనీస అవగాహనతనే ఎయిడ్స్ వ్యాధిని అంతం చేయవచ్చని, ఎయిడ్స్ వ్యాధి రహిత భరత్‌ను నిర్మించవచ్చని తెలిపి ఒకవేళ ఎయిడ్స్ వచ్చిన వారిని కూడా అవహేళన చేయకుండా వారిని కూడా ప్రేమతో ఆదరించాలని, ఎయిడ్స్ వచ్చిన వారితో కలిసి ఉన్న, కలిసి పనిచేసిన, కలిసి తిరిగిన, వ్యాధి రాదని ప్రతిఒక్కరూ సమాజంలో ఎయిడ్స్ వారిని కూడా ఆదరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు పగడాల నగేష్, శ్రీనివాసరావు, నంబూరి కృష్ణ, బ్రహ్మారెడ్డి, వెంకట్రావు, పోరళ్ళ కృష్ణ, రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో 84.91 శాతం పోలింగ్

### ఓటు హక్కు వినియోగంలో మహిళా ఓటర్లే అధికం











__కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:__ కామేపల్లి మండలంలో ప్రతిష్టాత్మకంగా పకడ్బందీగా నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో 84.91శాతం పోలింగ్ జరిగింది. మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీల్లో 34,364 మంది ఓటర్లు ఉండగా వారిలో 29,109మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 36 కేంద్రాల్లో 14,448మంది పురుషులు, 14,661మంది స్త్రీలు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తాహశీల్దార్ సిహెచ్ సుధాకర్ తెలిపారు. ఓటు హక్కు వినియోగంలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే ముందంజలో ఉన్నారు. పోలింగ్ ప్రశాంతంగా విజయవంతంగా ముగిసిందని తాహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఎస్ఐ పి.ప్రవీణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ఓటర్లు, రాజకీయ పక్షాలు, వారి మద్దతు దారులు, అభ్యర్దులు, బాధ్యతాయుతంగా సమర్దవంతంగా విధులు నిర్వహించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్లు బి.తారాదేవి, బి.శంకర్, వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పెంద్ర అనిల్‌కుమార్, హట్కర్ పార్వతి, డి.రమేష్, మోహన్, బి.రవికుమార్ పాల్గొన్నారు.




## ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి




__వైరా,డిసెంబర్01,ప్రభాతవార్త:__ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడినడ సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రతిఒక్కరూ కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎయిడ్స్ వ్యాధి వచ్చి వారి పట్ల ప్రేమతో సానుభూతితో వ్యవహరించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు మజీద్, వేణు, శిరీష, చైతన్య, నరేంద్ర పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పూజలో రాందాస్‌నాయక్



__వైరా,డిసెంబర్01,ప్రభాతవార్త:__ వైరా నియోజకవర్గ కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో శ్రీ అయ్యప్పస్వామి పీఠం వదనద కాంగ్రేస్ పార్టీ నాయకులు, వైరా నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ అభ్యర్ది మాలోతు రాందాస్‌నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరా నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధిగా రాందాస్‌నాయక్ అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని అయ్యప్ప స్వామి భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు రమేష్, గురుస్వాములు బాసాటి రామారావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, శ్రీరామనేని శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# అదునుచూసి.. అడ్డగోలుగా అందినంత దండుకున్న గల్లీ లీడర్లు

__హుజురాబాద్ ,పభాతవార్త:__ అటు దేశంలోను.. ఇటు రాష్ట్రంలోను.. హుజురాబాద్ నియోజకవర్గం అంటేనే.. తెలియని రాజకీయ పార్టీలు ఉండవు అంటే అతిశయోక్తి కాదు.. నాడు 2018లో అంతంత మాత్రంగా ఓటర్ దేవుళ్లకు కానుకలుగా ఇచ్చిన ప్రధాన రాజకీయ పార్టీలు 2021 ఉప ఎన్నికలో వద్దన్న అదే ప్రధాన పార్టీలు ఓటుకు 6000ఒకరు.. 3000 మరోకరు.. 1500 ఇంకొ కరు వద్దంటే.. వద్దన్న.. ఆనాడు ఒక ఓటుకు 10,500రూపాయలు బ్రతిమిలాడి ఇచ్చిపోయారు. ఇదే జోరు మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పునారవృతం అయింది. హుజురాబాద్ అంటేనే.. రాజకీయాలు చాలా కాస్ట్లి గురూ.. అనే విధంగా దశ దిశలా ఓ వెలుగు వెలిగింది. ఈ నవంబర్ 30 గురువారం జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు హుజురాబాద్ ఎన్నికల బరిలో 22మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన రాజకీయ పార్టీల మధ్య త్రిముఖ పోరు నువ్వా.. నేనా అనే విధంగా జరిగింది. ఈ తగ్గాపరి పోరులో ఓటర్లు, రాజకీయ పార్టీల నేతలు కలిపించిన ఆశలతో.. తృణమో.. పణమో.. వస్తుందన్న ఆశతో 27, 28, 29 తేదిలలో కళ్లల్లో వత్తులు వేసుకుని, ఓటర్ దేవుళ్లు నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ఎదురుచూపులు చూసి పడిగాపులు కాసారు.. చివరకు గ్రామాలలో వ్యవసాయ పనులకు కూడా వెళ్లకుండా ఏ ఊరికి, ఏ పల్లెకు వెళ్లకుండా ఇండ్ల వద్దనే ఎవరైన వస్తారేమోనని, ఏదైన ఇస్తారేమోనని, డేగా కండ్లతో ఎదురుచూసారు. సమయం దగ్గర పడడంతో 28, 29 తేదిలలో గ్రామాలలో ఇండ్ల ముందు లైట్లు అర్పకుండా ప్రధాన డోర్లు తీసిపెట్టి ఓటర్లు ఎదురుచూపులు చూసారు. ఈ సారి ఎన్నికల్లో 29వ తేది మిట్ట మధ్యాహ్నం వరకు 5మండలాల పరిధిలో ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఏ ఒక్కరికి రూపాయి చిల్లి గవ్వ ఇవ్వకుండా మూడు ప్రధాన పార్టీల ద్వితీయ శ్రేణి, కరుడుగట్టిన రాజకీయ నేతలు ఎవరు గెలిచిన పర్వాలేదు..? ఒక ఓటరుకు 500 రూపాయలకంటే ఎక్కువ ఇవ్వకూడదని ఆ నేతలు తీర్మాణించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది..? దీనితో 29వ తేది సాయంత్రం నాలుగు గంటల నుండి ఒక రాజకీయ పార్టీ ఓటుకు 500 రూపాయల చొప్పున తెల్లవారు 6గంటల వరకు ఏకకాలంలో నియోజకవర్గంలో పంపిణీ చేసినట్లు..? తెలియవచ్చింది. మిగతా రెండు రాజకీయ పార్టీల నేతలు గ్రామాలలో వార్డుల వారిగా మున్సిపాలిటీలలో సైతం గల్లీ లీడర్లకు ఓటుకు 500 రూపాయల చొప్పున లెక్కలు కట్టి ఇచ్చినట్లు తెలిసింది. ఆ పార్టీల నాయకులు అర్ధరాత్రి మొదలుపెట్టి తెల్లవారు 10 గంటల వరకు ఓటుకు 500రూపాయల చొప్పున పంపకాలు చేసినట్లు ఓటర్లు బాహటంగా తెలిపారు. ఎక్కువ శాతం గ్రామాలలో, పట్టణాలలో గల్లీ లీడర్లు కేవలం 50-60 శాతం ఓటర్లకు మాత్రమే 500 రూపాయల చొప్పున ఇచ్చినట్లు తెలిసింది. అనేక చోట్ల డబ్బులు పంపిణీ కోసం తీసుకెళ్లిన గల్లీ లీడర్లు ఆ డబ్బులు పంపిణీ చేయకుండా సెల్‌ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేసుకుని, అటు ఓటర్లకు, కార్యకర్తలకు డబ్బులు పంపిన ప్రధాన అనుచరులకు ఎక్కడ కూడా వారి ఆచూకి లభించకపోవడంతో ఓటర్లు గగ్గోలు పెట్టారు. మూడు పార్టీల అభ్యర్థులు కొంత మందికి 500 రూపాయల చొప్పున ఇచ్చి.. కొంతమందికి ఇవ్వకపోవడంతో అనేక చోట్ల గల్లీ లీడర్లను ఓటర్లు నిలదిసారు. మీ కోసం మాకు ఇచ్చిన డబ్బులు అయిపోయినయ్.. మళ్లి వస్తే ఇస్తాం.. అంటూ దాటవేసారు. మరికొన్ని చోట్ల ఓట్ల రసీదులో తీసుకుని ఓటర్లచేత ప్రమాణాలు చేయించుకుని, ఓటుకు 500 రూపాయల చొప్పున ముట్టజెప్పారు. మరికొన్ని చోట్ల ఓట్లు వేసి వచ్చిన తర్వాత గట్టిగా నిలదీసిన ఓటర్లకు ఆయా రాజకీయ పార్టీల గల్లీ లీడర్లు డబ్బులు ముట్టజెప్పారు. గ్రామాలలో 29వ తేది రాత్రి ఓటుకు 500రూపాయల చొప్పున అర్ధరాత్రి ఇండ్లలోకి వెళ్లి తలుపుతట్టి ఓటుకు 500 చొప్పున ముట్టజెప్పిన చోట మోటా లీడర్లు ఇంత రాత్రి మీ కోసం వచ్చి చలిలో ఇస్తున్నాం.. అంటూ నచ్చజెప్పి 450 రూపాయలు మాత్రమే అప్పజెప్పినట్లు పలువురు తెలిపారు.

# ఓటరు నాడి ఏ సంస్థకో తెలీదు

**నూరు శాతం సత్తుపల్లిలో నేనే గెలుస్తా**

**విలేకరులతో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర**

సత్తుపల్లి,డిసెంబర్ 1,(ప్రభాతవార్త):



సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం జరిగిన ఎన్నికలలో నూటికి నూరు శాతం తాను నాల్గవసారి గెలవబోతున్నాని బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ప్రస్తుతం సర్వే సంస్థలతో పేరుతో గ్లోబెల్ ప్రచారాలు చేస్తున్నారని, ఆ ప్రచారాలు నమ్మవద్దని, ఓటరు నాడి అంతు పట్టని విధంగా ఉందని ఈ సర్వేల పేరుతో కొందరు గ్లోబెల్ ప్రచారాలు చేస్తున్నారని, నియోజకవర్గంలోని ప్రజలు నా వెంటే ఉన్నారని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గురువారం రాత్రి వరకు ఇంకా గ్రామాలలో కొన్ని బూత్‌లలో పోలింగ్ జరుగుతున్నప్పటికీ ఎగ్జిట్ పోల్స్ ఎలా ప్రకటిస్తున్నారని అలా ప్రకటిండచం ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఎన్నికలప్పుడు సహజంగా కొందరు గెలుపు ఓటమిల గురించి ప్రచారాలు చేస్తుంటారని, అవన్నీ పట్టించుకోవాల్సిన అవసరం లేదని, నియోజకవర్గంలో తాను 15 ఏళ్లపాటు ప్రజల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయాలు ఖర్చు చేసి వారిలో ఒక కుటుంబ సభ్యుడిగా ఉన్నాని, నియోజకవర్గ ప్రజలందరూ నా వెంటే ఉన్నారని, తన గెలుపు ఎవరూ ఆపలేరని, నాల్గవ సారి ఎమ్మెల్యేగా గెలిచి తీరుతానని ఆయన అన్నారు. మా అంతర్గత సర్వేలు మాత్రం రాష్ట్రంలో నూటికి నూరు శాతం 3వ సారి కూడా కేసీఆర్ గెలిచి సీఎం అవుతారని మా సర్వేలు చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రజల కోసం ఎన్నో పథకాలు సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టారని, రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని, మూడవ సారికూడా కేసీఆర్ సిఎం అవడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో గతంలో జరిగిన ఎన్నికలలో 89 శాతంపోలింగ్ నమోదైందని, ఈ సారి 87శాతం పోలింగ్ అయిందని అన్నారు. నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిపించినందుకు అన్ని శాఖలకు చెందిన ఉద్యోగులకు మరియు ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సండ్ర అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, పెనుబల్లి, కల్లూరు జెడ్పిటీసీలు చెక్కిలాల మోహన్‌రావు , కట్టా అజయ్ కుమార్, సత్తుపల్లి, కల్లూరు మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, పాయపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కూడికలు, తీసివేతల్లో నిమఘ్నమైన నాయకులు

**- జోరుగా సాగుతున్న బెట్టింగ్**

తల్లాడ, డిసెంబర్ 01, (ప్రభాతవార్త)



తెలంగాణ ఏర్పడ్డాక మూడోసారి జరిగిన శాసనసభ ఎన్నికల్లో నాయకులు కూడికలు, తీసివేతలపై నిమఘ్నమయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధన ప్రవాహం కూడా గతంలో కంటే భిన్నంగా పంపిణీ చేయటం మండలంలో ఎలాంటి అలజడి లేకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగా కౌంటింగ్‌కు మరో 24 గంటలు ఉండగానే ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు లెక్కల్లో నిమఘ్నమయ్యారు. మండలంలో 57 బూత్‌లుండగా మల్లారంలో 2, అన్నారుగూడెంలో 1, బాలపేటలో 1, నరసింహారావుపేట, గోపాలపేట, బిల్లుపాడు, మంగాపురం, వెంకట్రామునితండా, నూతనకల్, వెంకటాపురం, కలకొడిమ, కుర్నవల్లి, బస్వాపురం గ్రామాల్లో రికార్డు స్థాయిలో 90 శాతానికి పైగా ఓటు నమోదు కాగా 80 శాతానికి పైగా 37 బూత్‌ల్లో పోలింగ్ నమోదు కావడం శాసనసభ ఎన్నికల చరిత్రలో రికార్డు సృష్టించదనటంలో సందేహం లేదు. పోలింగ్ సరళి ఎక్కువగా నమోదు కావడంతో ఏ పార్టీకి నష్టం జరుగుతుందనే విషయంపై నాయకులు అంచనాలు వేస్తున్నారు. ప్రధానంగా మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్యే హోరాహోరి పోరు కొనసాగింది. బీఆర్ఎస్ నుండి 4వ సారి సండ్ర వెంకట వీరయ్య బరిలో ఉండగా, కాంగ్రెస్ నుండి డాక్టర్ మట్టా రాగమయి బరిలో ఉన్న విషయం తెలిసిందే. కౌంటింగ్‌కు మరో 24 గంటలు వ్యవధి ఉండగానే ప్రధాన రాజకీయ పార్టీల్లో అలజడి కొనసాగుతుండగా కొందరు బెట్టింగ్‌లపై దృష్టి సారించారు. కొందరు గెలుపుపై పందాలు కాస్తుండగా, మరి కొందరు మెజార్టీపై కూడా కాయ్ రాజ కాయ్ అంటుండగా మండలంలో భారీగానే బెట్టింగ్ కొనసాగుతుంది. తల్లాడ మండలం ఆంధ్రాకు సరిహద్దున ఉండటం వలన ఈ పరిస్థితి నెలకొంది. నేతల భవితవ్యం పోలింగ్ పెట్టెల్లో ఉండగా ఆదివారం బహిర్గతం కానుంది.

# సత్తుపల్లి వార్త

## టేబుల్ టెన్నీస్‌లో ర్యాంక్‌లు సాధించిన బాల భారతి విద్యార్థులు





తల్లాడ, డిసెంబర్ 01, (ప్రభాతవార్త)

స్థానిక బాల భారతి విద్యాలయం విద్యార్థులు కోటగిరి హితేష్ శ్రీరంగ (12వ ర్యాంక్), షేక్ సాహిల్ ఫజల్ (14వ ర్యాంక్) టేబుల్ టెన్నీస్‌లో రాష్ట్ర స్థాయిలో ఎఫ్ఐ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా వీరిని కెఎస్ఎం కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, టిటి కోచ్ సాంబమూర్తి, ప్రిన్సిపల్ తాళ్ళూరి రామారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## కల్లూరులో "కాయ్ రాజా కాయ్"

కల్లూరు, డిసెంబర్ 01, (ప్రభాతవార్త)

శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ అయిపోయిన అనంతరం కల్లూరులో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గెలుపులపై ఇరు పార్టీల అభిమానులు, కార్యకర్తలు, బడా బడా నేతలు, వ్యాపారులు లక్షల్లో పందాలు కాస్తూ మధ్య వ్యక్తి వద్ద అగ్రిమెంట్ వ్రాసుకుని నగదును ఉంచినట్లు కల్లూరులో చర్చలు కొనసాగుతున్నవి. పందాల పేరుతో కల్లూరులో లక్షలాది రూపాయలు చేతులు మారుతూ అగ్రిమెంట్లతో నమ్మకమైన వ్యక్తుల మధ్య ఒప్పందం కుదుర్చుకుని నగదును వారి వద్ద ఉంచినట్లు చర్చలు కొనసాగుతున్నవి. కాయ్ రాజా కాయ్ అంటూ పందాలు కాసే వారు ఎవరైనా ఉంటే రమ్మని అంటూ ఫోన్లతో బేరసారాలు కొనసాగుతున్నవి. ఈ విధంగా కల్లూరు మండలంలో ఆంధ్రా, తెలంగాణ వాసులు చర్చలు కొనసాగుతున్నవి. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మరొకరు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుస్తూ అత్యధిక మెజార్టీ వస్తుందని ఒప్పందాలతో అగ్రిమెంట్లు రాసుకుని మధ్యవర్తి వద్ద నగదు దాచినట్లు ఆ నోటా ఈ నోటా అక్కడ, ఇక్కడ చర్చలు కొనసాగుతున్నవి.

## టవర్ సర్కిల్ వద్ద బండి సంజయ్ సందడి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త** అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన అనంతరం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్రవారం కరీంనగర్ టవర్ సర్కిల్‌లో పర్యటించారు. అక్కడ ఉన్న ఓ జిలేబి సెంటర్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సరదాగా గడిపారు. సామాన్య ప్రజలలాగా బండి సంజయ్ అక్కడికి రావడంతో పలువురు షాప్ యజమానులు, ప్రజలు తనను కలవడానికి వచ్చారు. వారి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# సత్తుపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

**ముగ్గురు పారిశ్రామిక వేత్తలతో తలపడ్డా**

**విలేకరులతో కాంగ్రెస్ అభ్యర్థి డా. రాఘమయి**

సత్తుపల్లి, డిసెంబర్ 1, (ప్రభాతవార్త):



సత్తుపల్లి నియోజవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 3వ తారీఖున జరగనున్న ఓట్ల లెక్కింపులో ప్రజలు కాంగ్రెస్‌కు తీర్పు ఇవ్వనున్నారని, సత్తుపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరి తీరుతుందని, తెలుగుదేశం, సీపీఐ, వైఎస్ఆర్ టీపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డా. రాఘమయి దయానంద్ ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ జరగనటువంటి ఎన్నికలు ఈ సారి జరిగాయని, ముగ్గురు పారిశ్రామిక వేత్తలతో ఒక సామాన్య వైద్యురాలినైనా తాను తలపడ్డానని, ధన బలం ముందు ప్రజా బలం ఎక్కువ అని నా గెలుపు నూరు శాతం ఖాయమని శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఆమె ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలల్లో గురువారం జరిగిన ఎన్నికలకు ఒకొక్క ఓటరుకు రూ. 5 వేల నుండి రూ 10 వేల వరకు ముట్ట జెప్పారని అయినప్పటికీ ప్రజలు డబ్బుకు లొంగకుండా నిస్వార్ధంతో తనకే ఓటు వేశారని ఆమె అన్నారు.సామన్య వైద్యురాలిగా నేను, నా భర్త వైద్య సేవలందిస్తూ సామాన్యులుగా జీవిస్తున్నామని, నన్ను ఓడించడానికి ముగ్గురు పారిశ్రామిక వేత్తలు డబ్బు సంచులతో నియోజ జకవర్గంలో ప్రజలను ప్రలోబాలకు గురి చేశారని,అయినప్పటికీ ప్రజలు లొంగకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక విధానానికి ప్రజలు నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మార్పు కావాలని కోరుకు ఆదివారం వెలువడే ఫలితాల్లో నూటిని నూరు శాతం తాను విజయం సాధిస్తానని డా. రాఘమయి ధీమా వ్యక్తం చేశారు. తాను 10 వేల నుండి 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని, అలాగే జిల్లాలో 10 కి 10 సీట్లు కాంగ్రెస్ కైవశం చేసుకుంటుందని రాఘమయి ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగినటువంటి ఎన్నికల్లో మహా యజ్ఞంలా నువ్వా నేనా అన్నట్లు జరిగాయని ప్రజలు సైనికుల్లా పనిచేశారని, కాంగ్రెస్ నేత డా. మట్టా దయానంద్ అన్నారు. స్థానిక వైద్యురాలిగా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగానికి సైతం వదిలేసి ప్రజలకు సేవ చేస్తున్న నా భార్యని ఇంటి ఆడపడుచులా అందరూ ఆశీర్వదించారని ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఓట్లు వేసిన ప్రతి ఓటరుకు పేరు పేరునా డా. రాఘమయి, దాయనందల్‌లు కృతజ్ఞతలు తెలిపారు. నియోజవర్గంలోని 292 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని 87 శాతం ఓట్లు పోల్ అయ్యాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, వెల్ది జగన్మోహన్‌రావు, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసీ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, మున్సిపల్‌వైస్ చైర్ పర్సన్ తోట సు జలారాణి, కౌన్సిలర్‌లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మ జ్యోతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, తెలుగుదేశం పార్టీ నాయకులు బొంతు శ్రీనివాసరావు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నియంతపాలన అంతంకాబోతుంది

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కేసీఆర్ నియంతపాలన అంతంకాబోతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటును చేతిగుర్తుకు వేసిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. జనగామలో పల్లా ఓడిపోవడం ఖాయమని, డబ్బుసంచులతో వచ్చి జనగామలో గెలుద్దాం అనుకున్నాడని, కానీ ఈ ప్రాంత ప్రజలు స్థానికేతరుడిని తరిమికొట్టి స్థానికునికి పట్టం కడుతున్నారన్నారు. జనగామలో ఎప్పుడైనా ఎన్నికలు సామరస్యంగా జరిగేవి కానీ పల్లా నాన్‌లోకల్ నుంచి రౌడీలను, గుండాలను తీసుకవచ్చి గొడవలు సృష్టించారని ఆరోపించారు. దొంగ ఓట్లతో గెలుద్దామని చూశాడని, గురువారం జరిగిన పలుపోలింగ్ కేంద్రాలలో తమ కార్యకర్తలమీద దాడి చేశారని ఆరోపించారు. జనగామలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని, అందరూ ఐక్యంగా ఉండి జనగామలో కాంగ్రెస్‌ను గెలిపించుకోబోతున్నారన్నారు. తన గెలుపుకోసం పనిచేసిన పార్టీ శ్రేణులకు ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని మేధావులు అంతా కూడా ఏకపక్షంగా ఉన్నారని, కాంగ్రెస్‌పార్టీ గెలుపు గౌరవప్రదంగా ఉంటుందన్నారు. సమావేశంలో పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, గిరి కొండల్‌రెడ్డి, కంచరాములు, చారబుడ్ల దయాకర్‌రెడ్డి, మచ్చవరలక్ష్మీ, దాసరి కళావతి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, యండి.అన్వర్, గంగరబోయిన మల్లేశ్, రామగల్ల విజయ్, ముస్త్యాల చందర్, గాదెపాక రాంచందర్, బనుక శివరాజ్‌యాదవ్, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, దూడల సిద్దయ్య, దాసరి క్రాంతి, ప్రకాష్, నల్లగొని వేణు, అనిలన, వెంకట్‌రెడ్డి, కళ్యాణ్ పాల్గొన్నారు.

## లీగల్ అవేర్నెస్‌కు సంబంధించిన కరపత్రాల పంపిణీ



**జనగామ, డిసెంబరు1 ప్రభాతవార్త :**

జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆదేశానుసారం ప్రభుత్వ ఆస్పత్రిలో వరల్డ్ హెచ్‌ఐవీ/ ఎయిడ్స్‌డేను పురస్కరించుకుని శుక్రవారం లీగల్ అవేర్నెస్‌కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అక్కడికి వచ్చిన బాధితులకు మీకు ఏదైనా లీగల్ సమస్యలు వస్తే జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగామ వారిని సంప్రదించాలని తెలియచేశారు.

## జీడికల్‌లో వైభవంగా రాములవారి కళ్యాణం

**లింగాలఘణపురం, డిసెంబరు1 ప్రభాతవార్త :**



లింగాలఘణపురం మండలంలోని జీడికల్‌లో శుక్రవారం రాములవారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో శేషుభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీసీతారాములవారి కళ్యాణంకు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా, కళ్యాణానికి వివిధ అధికారులు, ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. భద్రాచల రామాలయం రాముడి ప్రేమకు గుర్తయితే జీడికల్‌లోని శ్రీవీరాచల రాముడు ఆయన వీరత్వానికి ప్రతీతిగా భక్తులు చెప్పుకుంటారు. కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమి జీడికల్ పున్నమిగా పేరుప్రఖ్యాతులు గడించిందంటే ఎంత ప్రాశస్త్యం కలిగింతో అర్థమవుతుందన్నారు. త్రేతాయుగంలో స్వయంభువుగా వెలసిన శ్రీవీరాచల రామచంద్రస్వామి ఖమ్మం జిల్లా భద్రాచలం తరువాత రెండవ భద్రాద్రిగా పేరుప్రఖ్యాతులు పొందింది. కార్తీక మాసంలో ప్రారంభమైన జాతర నెలరోజుల పాటు జరుగుతుందని, ప్రతియేటా శ్రీరామనవమితో పాటు కార్తీకమాస పునర్వసు నక్షత్రంలో సీతారాముల కల్యాణోత్సవం జరుపబడుతుంది.

## ఘనంగా చండికా అమ్మవారికి పంచామృత అభిషేకం

**పాలకుర్తి, డిసెంబరు1 ప్రభాతవార్త**



పాలకుర్తి మండలకేంద్రంలోని ప్రముఖ ప్రసిద్దిగాంచిన అతిపవిత్రమైన పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తికమాసం పురస్కరించుకుని శుక్రవారం శ్రీ చండికాదేవికి శ్రీసూక్త విదానేన పంచామృతాభిషేకం, పట్టువస్త్రాలతో, సుగంధ ద్రవ్యాల తో విశేష అలంకరణ, శ్రీలలితా సహస్రనామ పారాయణం, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు అందచేత



**బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం గర్భిణీలకోసం న్యూట్రిషన్ కిట్లు అందిస్తుందని డాక్టర్ సిద్దార్‌రెడ్డి, డాక్టర్ రవళి స్టెల్లా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భిణీలు ఐదుగురికి న్యూట్రిషన్ కిట్లను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్లలకు పెళ్లి అయ్యింది మొదలు ప్రసూతి అయ్యేవరకు అండగా నిలుస్తుందన్నారు. వారికి అన్నిరకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందిస్తుందన్నారు. దానికి తోడు గర్భిణీల ఆరోగ్యం బాగుండాలన్న ఆశయంతో పౌష్ఠికాహారంతో కూడిన కిట్లు అందించి వారికి చేయూత అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నామని అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ ఆస్పత్రికే రావాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సృజన, సూపర్‌వైజర్లు జంగమ్మ, అన్నాంబిక, సిబ్బంది శ్రీనివాస్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విష్ణు దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

**చిల్పూర్, డిసెంబరు1 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో శుక్రవారం సందర్భంగా ఆలయ పూజారి బంగిగుమటం స్వార్థిక్ ఆధ్వర్యంలో గ్రామ భక్తులు అధికసంఖ్యల పాల్గొని అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణతోపాటు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిట్టల రిత, కేశిరెడ్డి శోభరెడ్డి, కేశిరెడ్డి నిర్మల, కొయ్యడ రజిని, భక్తులు పాల్గొన్నారు.

## కొమురయ్య కుటుంబానికి పరామర్శ

**చిల్పూర్, డిసెంబరు1 ప్రభాతవార్త :**

మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన శనిగరం కొమురయ్య మరణించగా ఆయన పార్థీవదేహాన్ని చిల్పూర్ దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనకుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందేశారు. కార్యక్రమంలో పాక్స్ వైస్‌చైర్మన్ చిర్ర నాగరాజు, మాజీ సర్పంచ్ పేరాల సుధాకర్, ఉపసర్పంచ్ బత్తిని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బొట్టు చేరాలు, మాజీ ఎంపీటీసీ చొక్కయ్య, గుర్రపు యాదగిరి, అశోక్‌పాల్, కృష్ణ, నాగరాజు, మనోజ్, తరుణ్ పాల్గొన్నారు.



## కొమ్మూరి గెలుపు ఖాయం



**బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :**

జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు ఖాయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన బచ్చన్నపేటలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు ప్రజల సేవితాల్లో వెలుగులు నింపుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు తెలియచేస్తున్నారన్నారు. కొమ్మూరి గెలుపే లక్ష్యంగా కృషిచేసిన ప్రతీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు..



**పాలకుర్తి, డిసెంబరు1 ప్రభాతవార్త :**

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించినందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ధన్యవాదాలు తెలియచేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో గత రెండు నెలలుగా జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడ్డారని, ప్రతీ నాయకులు, కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

## తిమ్మంపేట రవీంద్రనాథ్‌ఠాగూర్ ఆటో యూనియన్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**దుగ్గొండి, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట రవీంద్రనాథ్‌ఠాగూర్ ఆటో యూనియన్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొలువుల స్వామిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శుక్రవారం ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులు మామునూరి శ్రీనివాస్, కార్యదర్శి సంకటి అఖిల్, కోశాధికారి దండు శ్రీనివాస్(పెద్దా), సహాయకార్యదర్శి దండు శ్రీనివాస్(చిన్నా), గౌరవ అధ్యక్షులు గంగరబోయిన నిరంజన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చూసుకుంటామన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేరవేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణిలో మొదలు కానున్న ఎన్నికలు

**- 27వ తేదీన ఎన్నికలకు సిద్ధమవుతున్న కార్మిక సంఘాలు**
**- 4వ తేదీన ఆర్ఎల్‌సి కార్యాలయంలో సమావేశం**
**- కార్మిక సంఘాల నాయకులతో సమావేశం కానున్న రిటర్నింగ్ అధికారి**
**- కార్మికుల ఓటర్ల జాబితా ఇచ్చే అవకాశం**



**కొత్తగూడెం, ప్రభాతవార్త:**
సింగరేణి కాలరీస్ సంస్థలో ఈ నెల 27వ తేదీన ఎన్నికలకు కార్మిక సంఘాల నాయకులు సిద్ధమవుతున్నారు. 2017వ సంవత్సరం అక్టోబర్ నెలలో ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత జరగాల్సిన ఎన్నికలు వరుసగా వాయిదాలు పడుతున్నాయి. ఎన్నికల సమయంలో స్పష్టమైన కాలపరిమితి లేని కారణంగా రెండు సంవత్సరాల కాలమని కార్మిక శాఖ అధికారులు అంతకు ముందు కొనసాగిన విధంగా నాలుగు సంవత్సరాల కాలపరిమితి కావాలని, గెలిచిన టిబిజికెఎస్ సంఘం నాయకులు వాధించారు. ఆ తరువాత 2021వ సంవత్సరంలో జరగాల్సిన సింగరేణి ఎన్నికలు వరుసగా వాయిదా పడుతున్నాయి. ఈ వాయిదాలతో విసుగు చెందిన ఒక జాతీయ కార్మిక సంఘం రాష్ట్ర హైకోర్టును కూడా ఆశ్రయించారు. దరిమిలా రాష్ట్ర హైకోర్టు కూడా రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికల షెడ్యూల్డ్ వెల్లడించినప్పటికీ కొన్ని కార్మిక సంఘాలు సహకరించక పోవడం తిరిగి ఎన్నికల నిర్వహణ కోసం ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని వాధనలు, ప్రతివాధనలు జరుగుతున్న సమయంలో రాష్ట్ర శాసన సభ ఎన్నికల కోసం భారత ఎన్నికల కమీషన్ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించారు. తప్పనిసరి పరిస్థితులలో కొన్ని రోజుల సమయం పెంచి డిసెంబర్ 27వ తేదీన సింగరేని ఎన్నికలు నిర్వహించాలని షెడ్యూల్డ్ ప్రకటించారు. కేంద్ర, కార్మిక శాఖ అధికారుల సూచనల మేరకు అప్పటికే ఎన్నికల ప్రక్రియలో ఉన్న ఎన్నికలు కొంత కాలం పెంచి ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని అప్పటికే ప్రక్రియలో ఉన్న నిబంధనల ప్రకారం నామినేషన్ల ఘట్టం కొనసాగుతుందని, ఇప్పుడు కేవలం కార్మికుల ఓటర్ల జాబితా కార్మిక సంఘాల నాయకులకు అందజేశారు. ఆ ప్రక్రియ ప్రకారం కార్మిక సంఘాలకు కేటాయించిన గుర్తులు కూడా అలాగే కొనసాగిస్తారు. ఈ మేరకు 4వ తేదీ సోమవారం నాడు సింగరేణి ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన శ్రీనివాసన్ అనే కార్మిక శాఖ అధికారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహిస్తారు. నాల్గవ తేదీన కార్మిక సంఘాల నాయకులకు ఇప్పటికే ఆహ్వానాలు పంపించారు. కార్మిక నాయకులు సైతం సమావేశంలో పాల్గొనడానికి సిద్ధమవుతున్నారు. మొత్తం 13కార్మిక సంఘాలకు ఈ సమావేశంకు ఆహ్వానిస్తున్నారు. సమావేశం అనంతరం సింగరేణి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, సింగరేణిలో ఇప్పటికే కార్మిక సంఘాలు నాయకులు ఎన్నికల కోసం సమాయత్తం అవుతున్నారు. ప్రస్తుత శాసన సభ ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ సింగరేణిలో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి.

# అత్యంత భద్రత మధ్య ఈవీఎంలు

**- ఆదివారం ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం**
**- ప్రతీ నియోజకవర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు**
**- పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**
అత్యంత భద్రత మధ్య ఈవీఎంలను భద్రపర్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గత నెల 30వ తేదీన గురువారం నాడు జిల్లా పరిధిలోని ఐదు నియోజకవర్గాల్లోని 1098 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహించామని చెప్పారు. ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో రిసెప్షన్ కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ స్వీకరించామని అన్నారు. పాల్వంచ మండలం అనుబోస్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల్లో మూడంచల భద్రత మధ్య భద్రపర్చడం జరిగిందని అన్నారు. ఈ నెల మూడో తేదీన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియకు ప్రతీ నియోజకవర్గానికి 14టేబుళ్ల ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పర్యవేక్షణకు 18 టీములను ఏర్పాటు చేశామని, ప్రతీ టేబుల్‌కు ఒక సూక్ష్మ పరిశీలకులు, కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓట్ల లెక్కింపు పరిశీలకులు కమల్ కిషోర్, హరికిషోర్, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు,



కార్తీక్, శిరీష, మంగీలాల్, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**



ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, యుక్త వయస్సు వారు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎయిడ్స్ సోకిన వారిని చులకనగా చూడవద్దని, వారిపట్ల వివక్ష చూపరాదని అనర్నారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు మోహన్ కృష్ణరెడ్డి హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి గురించి విద్యార్థులకు వివరించారు. యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ఏమైనా అనుమానం ఉంటే తక్షణమే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. యువత చెడు మార్గాలను ఎంచుకొని ఎయిడ్స్ బారిన పడుతున్నారని, ఎయిడ్స్ ఉన్న వారితో సహజీవనం, కలిసి ఉండటం, కలిసి భుజించడం వల్ల వ్యాధి రాదని, రక్త మార్పిడి, లైంగిక సంబంధాల వల్ల వ్యాధి సోకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, రామారావు, పురుషోత్తంరావు, నిరంజన్‌రావు, న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, మెండు రాజమల్లు, శ్రీనివారావు, కళాశాల ప్రిన్సిపాల్ జే.రమేష్, జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా జడ్జి

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**





జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి భానుమతి శుక్రవారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ పాల్వంచ బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వసతి గృహం కిచెన్ రూం, స్టోర్ రూంలను పరిశీలించారు. పారిశుధనయంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశాలరు. సౌచాలయాలు, వసతి గృహం ఆవరణ శుభ్రంగా లేకపోవడంతో న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు.